కరీంనగర్ వార్త
ఆదివారం 6, నవంబర్ 2022 16 పేజీలు

## రైతులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం



16లో...

## తల్లి భారతికి సింగారం
# రామగుండానికి మణిహారం

- ఎరువుల కర్మాగారం నుంచి రోజుకు 3,850 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి
- ఐదు దక్షణాది రాష్ట్రాల రైతులకు సరఫరా - ఏడాదికి రూ.3,600 కోట్ల సబ్సిడీ చెల్లిస్తున్న కేంద్రం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) కర్మాగారం దక్షిణాది భారత దేశంలోని రైతులకు ఎరువుల సరఫరా చేస్తూ అన్నదాతలకే అన్నదాతగా నిలిచింది. మోడల్ మాంచెస్టర్ సిగలో ఎరువుల కర్మాగారం మరో కీలకమైన కీచురాయిగా అలంకరణలో కిరీటముగా నిలిచింది. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారంను భారత ప్రభుత్వం దేశంలో ఆహార అవసరాలకు అనుగుణంగా పంటలు పండాలని, అందుకు సరిపడా ఎరువుల సరఫరా కూడా ఉండాలని ఆలోచించి ప్రభుత్వ అధికారులు దేశంలో ఎరువుల కర్మాగారాలను ప్రారంభించాలని ప్రతిపాదించారు. అప్పటి వరకు మన దేశంలో ప్రతి ఏటా 60లక్షల మెట్రిక్ టన్నుల యూరియా 16 దేశాల నుంచి దిగుమతి చేసుకునే పరిస్థితి ఉండేది. దేశంలో ఎరువుల కర్మాగారాల ఆవశ్యకతకు అనుకూలంగా దేశంలోని అయిదు రాష్ట్రాలలో అప్పటి వరకు మూత పడ్డ భారత ఎరువుల కర్మాగారం సంస్థకు చెందిన అయిదు రాష్ట్రాలలో అయిదు కర్మాగారాలను ప్రారంభించారు.



2 లో..



2వ పేజీలో...

# కాగితాలకే కమిటీలు

- గ్రామాల్లో కానరాని కమిటీల పర్యవేక్షణ
- నియామకాలకే పరిమితం
- ప్రభుత్వ పథకాల అమలులో కనిపించని పారదర్శకత
- కమిటీలు ఉన్నట్లు ప్రజలకే తెలియని వైనం
- కమిటీల పర్యవేక్షణ పై ప్రజల్లో అవగహన కల్పించాలి
- నామమాత్రంగానే కమిటీలు
- పర్యవేక్షించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి

**కోనరావుపేట, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంది. అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా గట్టిగా చర్యలకు పూనుకుంది. పథకాలు ప్రతి ఒక్కరికి చేరేందుకు గ్రామాలతో పాటు మండలంలో సైతం కమిటీలను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల బలోపేతంతో పాటు వ్యవసాయంలో సాంకేతికతను ప్రొత్సహించడంతో పాటు ప్రజా పంపిణీ వ్యవస్థను పర్యవేక్షించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా రంగాల్లో ఉన్న నిపుణులు, విద్యావేత్తలు గ్రామాల్లో, మండల స్థాయి కమిటీలను నియమించింది. ఈ కమిటీలు కాస్తా కాగితాలకే పరిమితమయ్యాయి. గ్రామాల్లో, మండలాల్లో పర్యవేక్షిణ కమిటీలు ఉన్నట్లు ప్రజలకు తెలియడం లేదంటే, కమిటీల పనితీరు ఎలా ఉందో అర్థమవుతుంది. ప్రభుత్వం నిబంధనల ప్రకారంగా కమిటీలను నియమిస్తున్న కార్యకలాపాలు మాత్రం కాగితాలకే పరిమితవుతున్నాయి. నెలల తరబడి సమావేశాలు నిర్వహించకపోవడం, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విలఫలమవుతున్నారు.

## క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజల మన్ననలను పొందేలా
# పనిచేయాలి

- ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలి
- నిత్య జీవితంలో యోగా, వాకింగ్ ఒక భాగం చేసుకోవాలి
- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్దే



16 లో..

## ధాన్యం కొనుగోలు తీరును తహసీల్దార్‌లు పర్యవేక్షించాలి

- రేపటి నుంచి రవాణాకు వాహనాలు కేటాయించాం
- ధరణి సమస్యలను త్వరగా పరిష్కరించాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 05, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసీల్దార్‌లు క్షేత్ర స్థాయిలో సందర్శించి కొనుగోలు తీరును పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి తహసీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 258 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించామని తెలిపారు. దాన్యం కొనుగోల్లు సజావుగా సాగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో సిబ్బందిని సమన్వయం చేసుకోవాలన్నారు.



2 లో..

# తల్లి భారతికి సింగారం - రామగుండంకు మణిహారం

మొదటి పేజీ తరువాయి...

అప్పటికే మూతపడి ఉన్న రామగుండం ఎరువుల కర్మాగారంను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఫిబ్రవరి 17వ తేదీ 2015వ తేదీన ప్రారంభించారు. అప్పుడు దేశంలో ఉన్న శాస్త్రీయ పరిజ్ఞానం ప్రకారం దేశంలో ఉత్పత్తి అవుతున్న గ్యాస్ ఆధారంగా నీటిని ఉపయోగించి యూరియా తయారు చేసే కర్మాగారంను ప్రారంభించారు. ఆనాడు రూ.6338 కోట్ల పెట్టుబడితో రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ అని నామకరణం చేశారు. ఈ కర్మాగారంలో ప్రతి రోజుకు 3850 మెట్రికల్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యూనిట్‌ను రూపొందించారు. అంటే సంవత్సరానికి 51,19,689 మెట్రికట్ టన్నుల యూరియా ఉత్పత్తి సాధిస్తుంది. ఈ కర్మాగారంలో 26శాతం ఎన్‌ఎఫ్‌ఎల్, 26శాతం ఇఐఎల్, 14.3శాతం జిఏపిఎల్, 11శాతం ఎఫ్‌సిఐఎల్, కాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 11శాతం వాటాలు కలిగి ఉన్నాయి. ఈ కర్మాగారం మార్చి 22, 2021 నుంచి యూరియా ఉత్పత్తి సాధిస్తుంది. ఈ ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో ఉత్పత్తి జరిగే యూరియాను తెలంగాణ రాష్ట్రానికి 2,60,780, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 9,05,646, కర్ణాటక రాష్ట్రానికి 1,21,713, మహారాష్ట్రకు 26,083, ఛత్తీస్‌ఘడ్‌కు 14,530, తమిళనాడు రాష్ట్రానికి 6,034 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేస్తారు. దేశంలోని అయిదు రాష్ట్రాలలో ఈ అయిదు ఆర్‌ఎఫ్‌సిఎల్ కర్మాగారాలు తాల్చర్, భరోని, సింద్రి, గోరక్ పూర్, రామగుండంలో నెలకొల్పారు. అలాగే ఈ కర్మాగారం యూరియా ఉత్పత్తి కావడానికి ప్రతి రోజూ 2ఎంఎ జిఎంఎస్ (మెట్రిక్ మిలియన్ బ్రిటీష్ థర్మల్



యూనిట్)గా కొలుస్తారు. ఈ కర్మాగారం నిర్వహణ కోసం 32 మెగావాట్ల విద్యుత్‌ను తయారు చేసే సొంత పవర్ స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఈ విద్యుత్ కూడా పూర్తిగా గ్యాస్ బేస్ విద్యుత్ ఉత్పత్తి సాధిస్తుంది. భారత ప్రభుత్వం ఆహారానికి ప్రతి యేటా 120 లక్షల కోట్ల రూపాయల సబ్సిడీ ఇస్తుంది. అందులో మన ఆర్‌ఎఫ్‌సిఎల్ కర్మాగారంకు ప్రతి సంవత్సరం 3600 కోఎట్ల రూపాయలు సబ్సిడీ కేటాయిస్తుంది. దేశ వ్యాప్తంగా అయిదు యూనిట్లను ప్రారంభించగా, అందులో కేవలం ఆర్‌ఎఫ్‌సిఎల్ మాత్రమే యూరియా ఉత్పత్తి సాధిస్తుంది. అందుకే రామగుండం యూనిట్ దేశానికి కిరీటంగా పారిశ్రామిక వేత్తలు అభివర్ణిస్తున్నారు.






# కాగితాలకే కమిటీలు

మొదటి పేజీ తరువాయి...

నామ మాత్రంగానే కమిటీలు...: కోనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు, నిధుల వినియోగానికి ఆయా శాఖల్లో కమిటీలు ఏర్పాటు చేశారు. కానీ ఆవి నామమాత్రంగా మారడంత పేదలకు అందించే రేషన్ బియ్యం సరఫరా, విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకం, అంగన్‌వాడీలకు పోషకాహార పంపిణీలో సమస్యలు ఏర్పాడుతున్నాయి. అదవేధంగా ఆస్పత్రిలో సరైనా వైద్యం అందడం లేక మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

పాఠశాల యాజమాన్య,మధ్యాహ్న భోజన కమిటీలు: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం విద్యార్థులు తల్లిదండ్రులు,ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో పాఠశాలకు కమిటీలను ఏర్పాటు చేసింది. ఆవికాస్త నామమాత్రంగా మారాయి. పాఠశాలలో ఏమైనా ప్రొగ్రాంలు అయినప్పుడే మాత్రమే కమిటీలు పాఠశాలలో దర్శనమిస్తున్నాయి. మిగితా రోజుల్లో మాత్రం పాఠశాలల సందర్శనను గాలికిఓదిలారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టింది. పాఠశాలలో పర్యవేక్షణ కరువు కావడంతో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం విద్యార్థులకు అందడం లేదు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం, మెనూ ప్రకారం నిత్యం భోజనం అందించేందుకు మండలానికి మధ్యాహ్నభోజన కమిటీని ఏర్పాటు చేసింది. అందులో కమిటీ చైర్మన్‌గా తహసీల్దార్, కన్వీనర్‌గా హెచ్‌ఎంలు,ఎంపీడీడో,ఎంఈవో,ఎంపీపీ,జడ్పీటీసీ,తల్లిదండ్రులు,విద్యాకమిటీ చైర్మన్ సభ్యులుగా ఉంటారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైనా భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలి, కానీ మండలంలో అలాంటి తనిఖీ చేసిన దఖలాలు కనిపించడం లేదు.



**ఆహార సలహాల కమిటీల జాడేది..:** గ్రామాల్లో ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా పని చేసేలా పేదలకు నిత్యావసర సరుకులు అందేలా చూసేందుకు ఆహార సలహా సంఘాలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీ చైర్మన్‌గా తహసీల్దార్, సభ్యులుగా అఖిలపక్ష పార్టీల నాయకులు ఉంటారు. పంపిణీ వ్యవస్థ సక్రమంగా నిర్వహించేలా ప్రతీ మూడు నెలలకోసారి సమావేశమై తీరుతెన్నుల పై చర్చించాలి. ప్రస్తుతం ఈ సంఘాలు ఎక్కడ సమావేశం కావడంలేదు.దీంతో పూర్తి స్థాయిలో సరుకుల పంపిణీ జరగడం లేదు. మండలంలో రేషన్ బియ్యం అక్రమ దందా యదేచ్ఛగా సాగుతోంది. దానిని నియంత్రించే పనిలో ఒక్కసారి కూడా చర్యలు తీసుకున్న దఖాలాలు కనిపించడం లేదు.

**అంగన్‌వాడీ పర్యవేక్షక సహాయ సంఘాలు కరువు..:** మాతాశిశు మరణాలను తగ్గిచడంతో పాటు ప్రతి పేదకు సంపూర్ణ పోషకాహారం అందించించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు,చిన్నారుల ఆరోగ్యాన్ని నిత్యం పర్యవేక్షించేందుకు అంగన్‌వాడీ పర్యవేక్షక సహాయక సంఘాలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో సర్పంచ్ చైర్మన్‌గా, అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్త, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి, కిశోర బాలిక,ఉపాధ్యాయుడు, చిన్నారుల తల్లి, గర్భిణులు సభ్యులుగా ఉంటారు. ప్రతి నెల సమావేశమై అందుతున్న సేవలను పర్యవేక్షణ చేయాల్సి ఉండగా, ఆ పర్యవేక్షణలు కనిపించడం లేదు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాల నుంచి పౌష్టికాహారం పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి, మండలంలో, గ్రామాల్లో కమిటీల పని చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి లబ్ధిదారులకు అందేలా కమిటీలకు ఆదేశాలు జారీ చేయాలి.





# ధాన్యం కొనుగోలు తీరును తహసీల్దార్‌లు పర్యవేక్షించాలి

మొదటి పేజీ తరువాయి...



సోమవారం నుంచి దాన్యం మిల్లులకు తరలించాల్సి ఉంటుందని ఇప్పటికే ప్రతి కేంద్రానికి గన్నీ బ్యాగులు అందించడం జరిగిందన్నారు. దాన్యం మిల్లులకు తరలించేందుకు రవాణా కోసం వాహనాలను కూడ కేటాయించడం జరిగిందని వివరించారు. క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాగాన్ని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. అలాగే దరణి దరఖాస్తులు, ఆదాయ, కుల, నివాస, మరణ ధృవీకరణ తదితర పత్రాల కోసం వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తహసీల్దార్‌లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లాలో ప్రగతిలో ఉన్న రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రహదారులు, భవనాలు, పంచాయితీ శాఖ, మిషన్ భగీరథ అదికారులను అడిగి తెలుసుకున్నారు. రెండు పడక గదుల ఇండ్ల కాలనీల్లో అప్రోచ్ రోడ్లు, నీటి సరఫరా, తదితర పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తయిన ఇండ్లను లబ్దిదారులకు కేటాయించేందుకు వీలుగా ఎంపిక ప్రక్రియ పూర్తి చేయలన్నారు. వేములవాడ బ్రిడ్జి నిర్మాణ పురోగతిపై ఆరా తీసిన కలెక్టర్ నిర్మాణం వేగవంతం చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఇంచార్జి డిఆర్‌ఓ శ్రీనివాసరావు, వేములవాడ ఆర్‌డిఓ పవన్ కుమార్, ఆర్‌అండ్‌బి ఈఈ కిషన్‌రావు, పంచాయితీ రాజ్ ఈఈ సూర్యప్రకాశ్, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ జానకి, గ్రిడ్ ఈఈ విజయ్ కుమార్, పర్యవేక్షకులు, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచాలి

### వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

మహబూబాబాద్, ప్రభాతవార్త:



నిత్యం ప్రభుత్వాసుపత్రులకు నిరుపేదలు ఎక్కువ శాతం వస్తుంటారని వైద్యాధికారులు సాధారణ ప్రసవాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో వైద్యాధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భిణీ మహిళలకు ఆరోగ్య పరిస్థితులను బట్టి సాధారణ ప్రసవానికే ప్రాధాన్యత ఇవ్వాలని అవకాశం లేకపోతే సి సెక్షన్ చేపట్టాలని అంతేకాని ఆపరేషన్లతో కాన్పులు చేయవద్దని సూచించారు. మొదటి కాన్పులు ప్రభుత్వాసుపత్రిలో వంద శాతం అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, వైద్యులు పాల్గొన్నారు.

## నిద్రమత్తులో 'హెచ్‌ఎం'

ఐనవోలు, ప్రభాతవార్త

బడి పిల్లలకు విద్యాబుద్దులు నేర్పించి సక్రమ మార్గంలో ఉంచే గురువు తన బాధ్యతను మరిచి తరగతి గదిలోనే ఓ హెచ్‌ఎం దర్జాగా నిద్రిస్తున్నాడు. హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామంలో మూతపడిన ప్రభుత్వ పాఠశాలను స్తానిక ప్రజాప్రతినిధులు తల్లిదండ్రుల సహకారంతో పునః ప్రారంభించుకొని ఉత్తమ ఫలితాలు సాధిస్తూ రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా గుర్తింపు పొందింది.అలాంటి పాఠశాలలో తల్లిదండ్రుల ఆశయాలకు భంగం కల్గించే విధంగా హెచ్‌ఎం ప్రతాప్‌రత్నకు మార్ వ్యవహరిస్తున్నారని ఎస్‌ఎంసి కమిటీ సభ్యులు పేర్కొన్నారు.బాధ్యత గల హెచ్‌ఎం నిద్రపోవడం పట్ల తమ పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు, పాఠశాల యజమాన్య కమిటీ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.హెచ్‌ఎం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు పాఠశాల మళ్లీ మొదటికి వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల సక్రమంగా సాగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## మద్యానికి బానిసై ఆత్మహత్య

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



మద్యానికి బానిసై మండలం లోని పొరండ్ల గ్రామా నికి చెందిన బొజ్జ రాజ్‌కుమార్ (24) ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రాజ్ కుమార్ ఏ పని చేయకుండా మద్యం తాగుతూ తిరుగుతున్నాడు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు మందలించడంతో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబద్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. మృతుని తండ్రి బొజ్జ రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### పురుగుల మందు తాగి

## తల్లి, కొడుకు ఆత్మహత్య

**జమ్మికుంట, ప్రభాత వార్త:**





జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపూర్ గ్రామానికి చెందిన ముస్కే మధునమ్మ, ముస్కే కుమార్‌లు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ముస్కే మధునమ్మ గత కొంత కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతుంది. ఆమె భర్త 14 సంవత్సరాల క్రితం చనిపోయాడు. ఆమె కొడుకు ముస్కే కుమార్ పుట్టుకతో వికలాంగుడు, ఇతడి బాగోగులు తల్లి మధునమ్మ చూసుకునేది. కానీ గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధీతో బాధపడుతూ తాను చనిపోతే తన కొడుకుని ఎవరు చూసుకుంటారని మదన పడుతూ ఉండేది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి మధునమ్మ తన కొడుకు కుమార్‌లు పురుగుల మంధు తాగగా వారిని గమనించిన కుటుంబ సభ్యులు హస్పటల్‌కి తరలించగా చికిత్స పొందుతూ తల్లి, కొడుకులు ఇద్దరు మృతి చెందారు. మృతురాలి కూతురు చిన్నాల సమ్మక్క ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కె. రామచందర్ రావు తెలిపారు.

## నీటి సంపులో పడి పాప మృతి

**మానకొండూరు, ప్రభాతవార్త :**



మానకొండూరు, మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలో బోయిని ఆరాధ్య(2) అనే పాప ఇంటి ఆవరణలో ఆడుకుంటూ నీటి సంపులో పడి మృతి చెందినట్లు మాన కొండూరు సీఐ రాజ్‌కుమార్ శనివారం తెలిపారు. సీఐ రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...శ్రీనివాస్‌నగర్ గ్రామానికి చెందిన బోయిన పుష్పలత-నవీన్ ల కూతురు ఆరాధ్య శుక్రవారం రాత్రి ఇంటి ఆవరణలో ఉన్న సంపులో ప్రమాదవశాత్తూ జారి పడి మృతి చెందినట్లు తెలిపారు. పాప మృతితో కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, పాప మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు.

## యువకుని ఆత్మహత్య

**పాలకుర్తి, ప్రభాతవార్త.**



మండలం లోని జయ్యారం గ్రామంలో శనివారం బీసుపల్లి శ్రీకాంత్ (25) అనే యువకుడు ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసు కున్నాడు. మృతుని తల్లిదండ్రులు లింగయ్య లింగమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాంత్ గత కొన్ని నెలల నుంచి అనారోగ్యంతో బాధ పడుతు న్నాడని, అలాగే గత దసరా పండుగ నుంచి కొన్ని సార్లు మతిస్థిమితం కొల్పోయినట్లు ప్రవర్తించాడని వారు పేర్కొన్నారు. లారీ డ్రైవర్‌గా పని చేసే శ్రీకాంత్ అనారోగ్య సమస్యలు, మతిస్థిమితం లేకపోవడం, ఈక్రమంలో మనోవేదను గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు బసంతనగర్ పోలీసులు తెలిపారు.

## భక్తులు పోగొట్టుకున్న పట్టగొలుసుల అప్పగింత

**మల్యాల, ప్రభాత వార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి దర్శనం నిమిత్తం వచ్చిన ఓ భక్తురాలు తన వెండి పట్ట గొలుసులను పోగొట్టుకోగా శనివారం స్థానిక అవుట్‌పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్‌కి సమాచారం అందించారు. ఈ మేరకు ఆయన అవుట్ పోస్ట్ పరిధిలోని దేవస్థానంలో గల మైక్ సెట్‌ల ద్వారా ప్రచారం చేసి ప్రజ్ఞాపూర్ బచ్చు ఇంద్రాణి గ్రామంకు చెందిన సంబంధిత భక్తురాలి పోగొట్టుకున్న పట్టగొలుసును ఆచూకీ తెలుసుకుని భక్తురాలి అల్లుడు అయిన అనిల్‌కి ఏఎస్ఐ శ్రీనివాస్ అప్పగించారు.

### కొండగట్టు లోయలో పడిన వ్యక్తిని

## కాపాడిన మల్యాల ఏఎస్ఐ

**మల్యాల, ప్రభాత వార్త:**



కొండగట్టు అంజన్న దేవ స్థానం కొండపైన కొండల రాయుడు బల్లపరుపు బండ నుండి జారిపడ్డ ఓ వ్యక్తిని అక్కడే విధులు నిర్వ హిస్తున్న మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ కాపాడి ఆసుపత్రికి తరలించారు. వివరాలలోకి వెళితే.... శనివారం మధ్యాహ్నం కొండపైన గల ఎత్తైన ప్రదేశం చుట్టూ లోయల మధ్య ఉన్న కొండల రాయుడి బండలపై టిఆర్ నగర్‌కు చెందిన గంగారం (50) అనే వ్యక్తి ఆకస్మాత్తుగా బండల నుండి జారిపడి సుమారు 60 గజాల లోతు గల లోయలో చిక్కుకుపోయాడు. దాన్ని గమనించిన మరి కొందరు వెంటనే అవుట్ పోస్ట్ విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ శ్రీనివాస్ కి సమాచారం అందించారు. దీంతో ఆయన వెంటనే స్పందించి బేతల స్వామి గుడి నుండి కర్రల సహాయంతో సెక్యూరిటీ సిబ్బందితో లోతైన లోయలో పడిపోయిన సదరు వ్యక్తిని బయటకు తీసుకువచ్చారు. కాగా ఈ ప్రమాదంలో గాయపబడ్డ సదరు వ్యక్తిని అంబులెన్స్‌లో జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే సదరు వ్యక్తి జగిత్యాల అంగడి బజార్‌లో పాత బట్టలు, బోళ్ళ సామాన్లు అమ్ముకుంటూ జీవించే వాడని తెలిసింది. అయితే ఈ సంఘటన కు గల వివరాలు తెలుపరాలేదు.





## పాలవ్యాపారిపై దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి

**మంథని రూరల్ - ప్రభాతవార్త**

మంథని మండలం బిట్టుపల్లి గ్రామానికి చెందిన తెలుసూరి రమేశ్ అనే పాలవ్యాపారిపైన దాడిచేసిన ఎక్సైజ్ కానిస్టేబుల్‌పైన తగిన చర్యలు తీసుకోవాలని భాదిత పాలవ్యాపారి రమేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. శు క్రవారం పాలవ్యాపారి రోజుమాదిరిగానే బిట్టుపల్లి గ్రామం నుండి మంథనికి వస్తుండగా ఉదయం మార్గమద్యలో గుడుంబా సరఫరా చేస్తున్నావని బెదిరిస్తూ తామెవరో తెలుపకుండా తనను ఇష్టం వచ్చినట్లు చితకబాదారని భాదితుడు తెలిపాడు. కాగా తనను చితకబాదటంతో తనను హత్యచేస్తారేమోనని తాను వాహనాన్ని వదిలి పారిపోతుండగా ముగ్గురు వ్యక్తులు వెంబడించి పట్టుకుని దాడికి దిగారని దాడిచేసిన వారు మంకీక్యాపు ధరించి సివిల్‌డ్రస్‌లో ఉన్నారని ఆయన పేర్కొన్నాడు. ఎక్సైజ్ సిబ్బంది తనను చితకబాదుతుండగా ఎక్లాస్‌పూర్ గ్రామ సర ్పంచ్ గ్రామస్థులు వచ్చి దాడిని ఆపారని ఆయన తెలిపాడు. తనపైన ఆకారణంగా దాడిచేసిన ఎక్సైజ్‌కానిస్టేబుల్ ్స నిరంజన్, శ్రీనివాస్, రాజ్‌కుమార్‌లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## మనస్థాపంతో యువకుని ఆత్మహత్య

**సైదాపూర్, ప్రభాతవార్త :**



మండలంలోని జాగిర్‌పల్లి గ్రామానికి చెందిన చిలువేరి హరీష్ (28) అనే యువకుడు భార్య మృతిని తట్టుకోలేక మనస్థాపంతో శనివారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్ప డ్డట్లు ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు. మృతుడు హరీష్ గత మూడు సంవ త్సరాల క్రితం వివా హం జరుగగా కొంత కాలానికి భార్య అనారోగ్యంతో మృతి చెందింది. అప్పటి నుండి మానసికంగా కృంగిపోయి మనస్థాపానికి గురై తన వ్యవసాయ భూమి ప్రక్కన గల వేప చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు ఆయన తెలిపారు. మృతుని తల్లి చిలువేరి మధురమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## భూ 'వివాదంలో' ఒకరికి గాయాలు

### -ఆర్డీఒ, డిఎస్పికి ఫిర్యాదు చేసిన కులసంఘాలు

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**



మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో శనివారం జరిగిన భూ వివాదంలో ఒకరికి తీవ్ర గాయా లయ్యాయి. వివరాళ్ళోకి వెళితే...జగ్గాసాగర్ గ్రామానికి చెందిన ఎడుమల భూమరెడ్డి అను వ్యక్తికి సంబంధించిన సర్వే నెంబర్ 994లో సుమారు 30ఎకరాల భూమి కొండ్రికర్ల గ్రామంలో ఉంది. అందులో నుండి కొన్ని సంవత్సరాల క్రితం సుమారు 25 ఎకరాల భూమిని అమ్ముకుని మిగిలిన భూమిని గ్రామానికి వదిలి వెళ్ళాడు. దీంతో గ్రామస్థులు అట్టి భూమిలో ఉన్న మర్రి వద్ద ఎల్లమ్మ, పోచమ్మ, పెద్దమ్మ, నల్ల పోచమ్మ, బేతాళుడు, తుర్క దేవుని దేవాలయాలు నిర్మించుకుని మిగిలిన భూమిలో కొనుగోలు కేంద్రానికి ఉపయోగించుకుంటున్నారు. మిగిలిన భూమిని ఎవరు కొనవద్దని, అక్రమించుకోవద్దని గ్రామంలో తీర్మానం చేసుకున్నారు. కాగా నేడు గ్రామానికి చెందిన ముదిరాజ్-2 సంఘం వారు 10గుంటల భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారు. దీంతో గ్రామానికి చెందిన బద్దం చిన్నారెడ్డి ముదిరాజ్ సంఘ సభ్యుడైన జిన్నా సాయి, జిన్నా నవీన్‌లతో భూమిని అక్రమంగా పట్టా చేయించుకోవడం తప్పు అని అనడ ంతో మాట మాట పెరిగి వీరి మధ్య దాడి చేసుకునే సంఘటన ఏర్పడింది. జిన్నా సాయి, నవీన్‌లు చిన్నారెడ్డిపై కర్రలతో దాడి చేయగా తలకు తీవ్ర గాయా లయ్యా యి. ఇట్టి సంఘ టనపై మెట్‌పల్లి తహసీల్దార్ సత్యనారాయణ, డిఎస్పి రవీంధర్‌రెడ్డి, ఎస్సై సదాకర్, ఆర్డీఒ కార్యాలయాలకు వెళ్ళి గ్రామస్థులు దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామస్థులు గడ్డం రాజరెడ్డి, గంగాధర్, అంజయ్య, సత్తయ్య, రాజలింగం, రాజరెడ్డి, చిన్నయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పట్ట పగలే చోరీ

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

మండలం లోని బసంతనగర్‌లో శనివారం పట్టపగలే చోరీ జరిగింది. గుంటుపల్లి శ్రీనివాస్ బోల్ల వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలోనే శనివారం ఇంటికి తాళం వేసి తన షాప్‌కు వెళ్లాడు. అతని భార్య కూడా ఇంట్లో లేదు. దీన్ని అదునుగా భావించిన దొంగలు పట్టపగలే తాళాలు పగల గొట్టి ఇంట్లోకి చొరబడి 20వేల రూపాయల నగదు, ఒక ముబైల్ ఫోన్ ఎత్తుకెళ్లారు. పట్టపగలే మెయిన్ రోడ్డులో ఈ చోరీ జరగడం అందర్ని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఈ మేరకు బాధితుడు బసంతనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఉరివేసుకొని వృద్ధుడు ఆత్మహత్య

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామానికి చెందిన మల్యాల ఎల్లయ్య(84) అనే వృద్ధుడు జీవితం మీద విరక్తి చెంది ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు రూరల్ ఎస్ఐ నాగరాజు తెలిపారు. వివరాల్లోకి వెళితే ఎల్లయ్యకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. గత సంవత్సరం ఎల్లయ్య భార్య మరణించింది. ఒంటరి జీవితం మరియు అనారోగ్య సమస్యల కారణంగా శనివారం ఉదయం తన మేకల దొడ్డిలో వాసానికి దోతీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుని కుమార్తె కనకవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఆనాధ పిల్లలకు కృష్ణవేణి, హిల్‌పోర్టు పాఠశాలాల చేయుత



**రామగిరి, నవంబర్05, ప్రభాతవార్త**

మండలంలోని కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, అలాగే హిల్‌పోర్టు హైస్కూల్ ప్రయివేట్ పాఠశాలాల ఆధ్వర్యంలో ఆనాధ పిల్లలకు చేయుతలో భాగంగా మంథని డివిజన్ క్యాపడ్ వెల్ఫేర్ సోసైటీ బాలల సంరక్షణ సంస్థలోని పిల్లల సౌకర్యార్థం రెండు కంప్యూటర్‌లను అందించారు. వివరాల్లోకి వెళ్ళితే శనివారం రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, అలాగే హిల్‌పోర్టు హైస్కూల్ ప్రయివేట్ పాఠశాలల యజమాన్యాలు కలిసి పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైనా రామగిరి పోలీస్ స్టేషన్ ఎస్సై కటికే రవి ప్రసాద్ చేతుల మీదుగా మంథని డివిజన్ క్యాపడ్ వెల్ఫేర్ సోసైటీ బాలల సంరక్షణ సంస్థలోని పిల్లల సౌకర్యార్థం రెండు కంప్యూటర్‌లను అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాలల సంరక్షణ సంస్థలోని పిల్లల సౌకర్యార్థం రెండు కంప్యూటర్‌లను ఈ రెండు పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి విరాళాల సేకరించి అందివ్వడం ఆనంద నీయమని అన్నారు. అదే విధంగా మరిన్నీ ఇలాంటి కార్య కమాలను చేపట్టా లన్నారు. పాఠశాలల యజ మాన్యా లకు సూ చించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల కరస్పాండెర్ తిరుపతి రెడ్డి, ప్రధానో పాధ్యా యులు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్‌బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, పాఠశాల్లోని ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## కోటి దీపోత్సవానికి అంకురార్పణ

**కోరుట్ల, ప్రభాతవార్త**



లోక కళ్యాణార్థమై కోరుట్ల పట్టణంలో నవంబర్ 15, 16, 17వ తేదీల్లో నిర్వహించే కోటి దీపోత్స వ కార్యక్రమానికి కోరుట్ల ఎమె మ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శనివారం అంకురార్పణ చేశారు. కార్యక్రమ నిర్వాహకులు పాలెపు జయరాంశర్మ, రాముశర్మల ఆధ్వర్యంలో పుణ్యాహవచనం, వాస్తుపూజ చేసి, ఎమె మ్మెల్యే చేతుల మీదుగా భూమిపూజ చేశారు. ఈ దీపోత్స వ కార్యక్రమానికి భక్తులంతా పాల్గొని భగవత్ కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సి లర్లు, కైంకర్యదాతలు, నాయకులు పాల్గొనా న్నరు.

## నష్టపోయిన రైతును ఆదుకోవాలి

**రాయికల్, ప్రభాతవార్త**



రాయికల్ పట్టణానికి చెందిన చెరుకు రైతు కాకర శ్రీనివాస్ చెరుకు తోట ప్రమాదవశాత్తు దగ్ధం అయి పూర్తిగా చెరుకు పంట నష్టపోయిందని, నష్టపోయిన రైతును ఆదుకోవాలని బీజేపీ జిల్లా నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంటకు ఫసల్ బీమా యోజన అనుమతించకపోవడం కేంద్ర ప్రభుత్వం బీమా భద్రత దక్కడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి శ్రీనివాస్‌కు రూ. 10లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లెడ ధర్మపురి, మల్లారెడ్డి, భూమేష్, ప్రదీప్, రవి, గోపి, కిశోర్, రామకృష్ణ, ఆశన్న, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 6వ రోజుకు చేరిన స్వర్ణకారుల దీక్ష

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



కార్పోరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా స ్వర్ణకార, వ్యాపార, కార్మిక యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్ష 6వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు సాతారం, ధర్మారం, ఇబ్రహీంపట్నం మండల విశ్వబ్రాహ్మణ సంఘాలు, కోరుట్ల నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు సంఘీభావం తెలిపి రిలే దీక్షలో కూర్చున్నారు. రాష్ట్ర ప్రభుతా ్వన్ని నిలదీస్తూ వెంటనే ప్రభుత్వ చర్యలు తీసుకొని స్వర్ణకారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ అధ్యక్షుడు ఇందూరి ప్రసాద్, నాయకులు బెజ్జారపు చందు, బెజ్జారపు శ్రీనివాస్, తొగిటి రమేష్, కరుణాకర్, రాజు, లక్ష్మణ్, మారుతిలతో పాటూ స్వర్ణకార సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**కథలాపూర్, ప్రభాతవార్త**



మండలంలోని పోసానిపేట్, కలిగోట, ఇప్పపల్లి గ్రామాలతో పాటూ పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆర్డీఓ వినోద్‌కుమార్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డిలు శనివార ం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాటు చేయాలని, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ వర్దినేని నాగేశ్వర్‌రావు, తహశీల్దార్ రవీందర్, ఎంపీడీఓ జనార్ధన్, వైస్ చైర్మెన్ నాంపెల్లి లింబాద్రి, సిరికొండ ఫ్యాక్స్ చైర్మెన్ చుక్క దేవరాజం, వైస్ చైర్మెన్ లక్ష్మీగంగారెడ్డి, సర్పంచ్‌లు గంగారెడ్డి, సరోజసీతారాం, వసంతనరేందర్, ఎంపీటీసీలు దేవేంద్రగంగారెడ్డి, రైతు సమితి సభ్యులు విద్యాసాగర్‌రావు, డైరెక్టర్లు గంగాధర్, అనంతరెడ్డి, పురుశురాం, రాజేశం, నాయకులు లక్ష్మీనర్స య్య తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### - జెడ్పి వైస్ చైర్మన్ పేరాల గోపాల్‌రావు

**సైదాపూర్, ప్రభాతవార్త :**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పి వైస్ చైర్మన్ పేరాల గోపాల్‌రావు అన్నారు. శనివారం మండలంలోని దుద్దెనపల్లి, వెన్కెపల్లి, వెంకటేశ్వర్లపల్లి, పెర్కపల్లి, గోళ్ళగూడెం, శివరాంపల్లి, సర్వాయిపేట, రాయికల్ తండా, రాయికల్, బొమ్మకల్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతను పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్



విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, వైస్ ఎంపిపి శ్రీధర్‌రెడ్డి, వైస్ హుజూరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ సోమారపు రాజయ్య, అయా గ్రామాల సర్పంచ్‌లు యుగేందర్‌రెడ్డి, కొండ గణేష్, బత్తుల కొంరయ్య, బొడిగే పద్మజ, బర్మావత్ అక్షయ, మధుకర్‌రెడ్డి, చిట్టి ప్రత్యూష, సిఈవో శ్రీధర్, సంఘం డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్ల మంచి ఆలవాట్లను అలవార్చుకోవాలి

**రామగిరి, నవంబర్05, ప్రభాతవార్త**




మండలంలోని కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, అలాగే హిల్‌పోర్టు హైస్కూల్ ప్రయివేట్ పాఠశాలల్లోని విద్యార్థులు(పిల్లలు) మంచి ఆలవాట్లను అలవార్చుకోవాలన్నారు. అదే విధంగా పాఠశాలల్లోని పిల్లలకు మంచి ఆలవాట్లపై అవగహన కల్పించారు. వివరాల్లోకి వెళ్ళితే శనివారం రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, అలాగే హిల్‌పోర్టు హైస్కూల్ ప్రయివేట్ పాఠశాలలోని పిల్లలు మంచి అలవాట్ల దినోత్స వంను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమాల్లో పిల్లలకు మంచి అలవాట్లపై అవగహన కల్పించారు. అనంతరం పిల్లలకు చేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలను పలువురు విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెర్ తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్‌బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, పాఠశాల్లోని ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## బస్సు సర్వీసులను వినియోగించుకోవాలి

**కోరుట్ల, ప్రభాతవార్త**



టీఎస్ ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు కార్తీక మాసం శివక్షేత్రాల సందర్భంలో భాగంగా ప్రతి శని, ఆది, సోమవారాల్లో కోరుట్ల నుండి ఏర్పాటు చేసిన బస్సు సర్వీసులను వినియోగించుకోవాలని డిపో మేనేజర్ ప్రసూన్న లక్ష్మీ అన్నారు. ప్రతి శని, ఆది, సోమవారాల్లో ఉయం 5గంటలకు సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతుందని, ప్రత్యేక ప్యాకేజీలో భాగంగా 35మంది ప్రయాణీకులు ఉంటే వారి ఇంటి వద్దకే బస్సు ను పంపించబడుతుందన్నారు. ఆర్టీసీ బస్సు కోరుట్ల నుండి ధర్మపురి, గూడెం గుట్ట, కోటిలింగాలును దర్శంచుకొని తిరిగి రావడం జరుగుతందని, పెద్దలకు రూ. 280, పిల్లలకు రూ. 150, జగిత్యాల నుండి పెద్దలకు రూ. 240, పిల్లలకు రూ. 120చార్జీలు అప్ అండ్ డౌన్ టికెట్ల ధరలు కేటాయించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని భకు ్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతునా ్నమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపరెండెంట్ జిపి.సింగ్‌నాయక్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్, వెల్ఫేర్ బోర్డు సభ్యులు శోభారాణి, భూమయ్య, సిబ్బంది, ప్రయాణీకులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని వెంకటాపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. స్వామివారి కళ్యాణ వేదమంత్రాలతో అర్చకులు వైభవంగా చేశారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు దుంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. జడ్పీ చైర్మెన్ దావ వసంత స్వామి వారి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యారాజేష్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, సర్పంచ్ శారద లింగారెడ్డి, అలయ చైర్మెన్ రాజేష్, అయాగ్రామాల సర్పంచులు. ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# దిష్టిబొమ్మ దహనంకు యత్నం, అడ్డుకున్న పోలీసులు

**- బైఠాయించి నిరసన తెలిపిన ఎఐవైఎఫ్ నాయకులు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రాథమిక రాత పరీక్షల ఫలితాలలో అభ్యర్థులకు తీవ్ర నష్టం జరిగిందని, తప్పుగా వచ్చిన కానిస్టేబుల్ ప్రశ్నపత్రంలో 22, ఎస్ఐ ప్రశ్నాపత్రంలో 7కు తప్పిద మార్కులను కలపకుండానే ఫలితాలు వెల్లడించారని, ఈ వెల్లడితో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డును ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తూ ఎఐవైఎఫ్ రామగుండం నగర సమితి




ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో దహనం చేసేందుకు యత్నించారు. వెంటనే దీన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో నాయకులు అక్కడే బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కపురి సూర్య మాట్లాడుతూ ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమినరీ కటాఫ్ మార్కులలో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమా డుతోందని అన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని, లేని పోంలో లక్షలాది మంది అభ్యర్థులతో కలిసి ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వనపాకల విజయ్, రణవేని సుధీర్ కుమార్, బూసారపు రాజు, ఆసాల నవీన్, మాతంగి కమార్, సురేష్, చింటూ తదితరులున్నారు.

## పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత

**తడి,పొడిచెత్త వేరు చేయడంపై అవగాహన కార్యక్రమం**

**నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



స్వచ్ఛ్ భారత్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణంలోని 37వ వార్డులో శనివారం తడిచెత్త,పొడిచెత్త వేరు చెయ్యడంపై అవగాహన కార్యక్రమం చేపట్టిన జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఇంటినుండి చెత్తను తడి,పొడిచెత్తగా వేరు చేసి ఇవ్వాలని పట్టణ ప్రజలకి పిలుపునిచ్చారు.పట్టణంను పరిశుభ్రంగా ఉంచడంలో గృహిణుల పాత్ర ముఖ్యమని,పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత అని,పట్టణమును స్వచ్ఛ జగిత్యాలగా తీర్చి దిద్దుటకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఓలు,రిసోర్స్ పర్సన్స్,వార్డ్ ఆఫీసర్,మైనార్టీ నూరు బాషా సంఘం పట్టణ అధ్యక్షులు అబ్దుల్ అజిమ్,అనిల్,కార్యాలయ సిబ్బంది,వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ చతుర్ధశి సందర్భంగా రాజన్న ఆలయంలో అభిషేకాలు రద్దు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో వైకుంఠ చతుర్ధశి సందర్భంగా ఆదివారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అభిషేకాలు రద్దు చేశారు. రేవతి నక్షత్రం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్న నేపథ్యంలో అభిషేకాల రద్దు నిర్ణయం తీసుకున్నామని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు గమనించి సహకరించాలని అధికారులు కోరారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- సింగిల్విండో చైర్మన్ శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త :

రైతుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు. చందుర్తి సింగిల్విండో ఆధ్వర్యంలో మల్యాల, కట్టలింగంపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. స్థానిక శాసనసభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గట్టు లక్ష్మీనారాయణ, ఏనుగుల జమున శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, ఎంపీటీసీ రమేష్‌రావు, సింగిల్విండో డైరెక్టర్లు నగరం శోభాశంకర్, మొగిలి రవి, నాయకులు ఏనుగుల శ్రీనివాస్, జలంధర్, లక్ష్మణరావు, కొమురయ్య, మనోహర్, వార్డు సభ్యులు రైతులు సింగిల్విండో సిబ బ్బంది పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**-టిపిటిఎఫ్ డిమాండ్**

**- ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలి**

**- 317 జీవో ద్వారా నష్టపోయిన వారికి న్యాయం చేయాలి**

ముస్తాబాద్, ప్రభాతవార్త :




మండల కేంద్రంలో టిపిటిఎఫ్(తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్) మండల అధ్యక్షుడు ఓలాద్రి యెల్లారెడ్డి అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిపిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు దేవిరెడ్డి హన్మంతరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సంక్షేమ ప్రభుత్వం కొనసాగుతుందని చెప్పుకునే ప్రభుత్వం ఉపాధ్యాయుల కనీస బదిలీలు పదోన్నతులు చేపట్టకపోవడం విచారకరమన్నారు. ఉపాధ్యాయుల నుండి తీవ్రమైన వ్యతిరేకత రాకముందే ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల అధ్యక్షుడు ఓలాద్రి ఎల్లారెడ్డి మాట్లాడుతూ 398 సమస్య గల ఉపాధ్యాయులందరికీ రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, 317 జీవో ద్వారా నష్టపోయిన బాధితులందరికీ వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వానికి తగదన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు ఎ.రమేష్, సిహెచ్.రాజిరెడ్డి, డి.శ్రీనివాస్, సిహెచ్.కిరణ్, రాజ్ మహమ్మద్, ఎస్.భాసనకర్, విజయ్, ఎ.బాలరాజు, వై.రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన దొమ్మటి సందీప్ ఇటీవల చల్‌గల్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,గ్రామానికి చెందిన జాగిరి లక్ష్మి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గ్రామానికి చెందిన వంగ సంజీవ్,క్యాతం బుచ్చిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

## మున్సిపల్ వర్కర్స్ మహాసభను విజయవంతం చేయాలి


వేములవాడ, ప్రభాతవార్త :



మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రం అశోక్ కోరారు. శనివారం వేములవాడలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 9న రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సినారె కళామందిరంలో జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. గత రెండు సంవత్సరాల నుండి యూనియన్ సాధించిన విజయాలు, భవిష్యత్తు కార్యాచరణపై సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే జిల్లా నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు.

## జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణిని కలిసిన తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యవర్గం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా శాఖ ఎన్నికల్లో విజయం సాధించిన జిల్లా కార్యవర్గ సభ్యులు జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్‌ను శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.చైర్‌పర్సన్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా అధ్యక్షులు ఎల్ల గంగరాజం, జిల్లా ప్రధాన కార్యదర్శి కారబుజ రవీంధర్,కోశాధికారి మెట్ట మల్లిఖార్జున్‌లను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా, యూనిట్స్ కార్యవర్గ సభ్యులు,ఎస్ గంగారాం, డి.నర్సయ్య, పి.కమలాకర్‌రెడ్డి, కనకతార, గండేటి గంగాధర్, ఎం.సత్యనారాయణరావు ,కొలిచాల రవీంధర్, అనంతుల విట్టలయ్య,వైద్య బాల మురళికృష్ణ, కే.అంజయ్య, చిన్నరాజయ్య, ఈశ్వరయ్య, మీసాక్ అహ్మద్, ఎస్ రవీంధర్, గుండేటి రవీంధర్ హాజరైనారు.

మెటుపల్లి వార్త

# సిఎస్ఆర్‌కు ఆహ్వానం పంపిన భారత్ జోడో యాత్ర

<u>మల్లాపూర్ - ప్రభాతవార్త :</u>

ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపించి చెరుకు రైతు కళ్ళల్లో ఆనందం చూడాలన్నది తన ఎకైక లక్ష్యమని ప్రకటించి లక్ష్య సాధనకై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘ సేవకుడు చెన్నమనేని శ్రీనివాసరావుని ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న భారత్ జోడో యాత్ర చేపడుతున్న అగ్రనేత రాహుల్ గాంధీ పాదయాత్రకు వచ్చి షుగర్ ఫ్యాక్టరీ యొక్క సాధక బాధలు చర్చించాల్సిందిగా ఆహ్వానం అందింది. శనివారం ఇట్టి ఆహ్వానం అందుకున్న సిఎస్ఆర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నేడు తనతో పాటు చెరుకు ఉత్పత్తిదారుల రైతు సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, చెరుకు రైతు లింబయ్య, కాస ముత్యంరెడ్డిలతో సహా



రాహుల్‌గాంధీ తో తమకు కేటాయించిన 25నిమిషాల సమయాన్ని వెచ్చించి చక్కెర ఫ్యాక్టరీ మూతపడడం మూలంగా రైతులు ఏ విధంగా కష్టాలను ఎదుర్కొంటున్నారో అలాగే చక్కెర ఫ్యాక్టరీ తెరుచుకుంటే ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల మందికి ఉపాధి లభిస్తుందని గల్ఫ్ వలసలు ఆగిపోతాయని నిర్భందంగా వరి సాగును అడ్డుకునే బదులు షుగర్ ఫ్యాక్టరీ తెరిచి చెరుకు సాగును ప్రోత్సా హించాలని మాకు కేటా యించిన సమయాన్ని వినియో గించుకుని మా బాధలను తెలియజేసి జాతీయ స్థాయిలో చర్చకు తెర లేపుతామన్నారు. భారత్ జోడో లాగా చెరుకు రైతులు అందరిని ఏకతాటిపై జూడాయిస్తానని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ సాధనకై తన తపనను, ఆరాటాన్ని గుర్తించి భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీతో సమావేశపరుస్తున్న జోడో యాత్ర విధి విధానాలు రూపకల్పన చేస్తున్న సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గల్ఫ్ బాధితులు, చెరుకు రైతులతో కలిసి నడవనున్న రాహుల్ గాంధీ

### -రాహుల్‌ను కలిసేందుకు అవకాశం కల్పించిన బతుకమ్మ వేడుక

<u>మల్లాపూర్ - ప్రభాతవార్త :</u>

ఇటీవల గల్ఫ్ కార్మికులు, చెరుకు రైతులు కలిసి తమ డిమాండ్ల సాదన కోసం జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో దుబాయ్ బుర్జ్ ఖలీఫా నమూనాతో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. భారత్ జోడో యాత్ర నిర్వహణలో ప్రదాన భూమిక పోషిస్తున్న సివిల్ సోసైటీ ఆర్గనైజేషన్స్ కమిటిలో ఈ విషయం చర్చకు వచ్చింది. గల్ఫ్ బాదితులను, చెరుకు రైతులను భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీతో పాటు నడిచేందుకు నిర్వహణ కమిటి ఆహ్వానించింది. నేడు మెదక్ జిల్లా అల్లాదుర్గల్ ఉదయం 6గం.ల 30ని.లకు నడక ప్రారంభించనున్నారు. సిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్, ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ పునరుద్దరణ ఉద్యమకారుడు చెన్నమనేని శ్రీనివాసరావుతో పాటు ఇద్దరు చెరుకు రైతులు రాహుల్‌తో నడుస్తారు. జగిత్యాల జిల్లా వెంపేటకు చెందిన చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి, మల్లాపూర్‌కు చెందిన చెరుకు రైతు న్యావనంది లింబయ్య, కాస ముత్యంరెడ్డి బృందంలు తెలంగాణాలో మూతపడ్డ చెరుకు ఫ్యాక్టరీలు, చెరుకు రైతుల సమస్యలను రాహుల్‌కు వివరించనున్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### -ఎంపిపి మారు సాయిరెడ్డి

<u>మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :</u>



ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి మారు సాయిరెడ్డి తెలిపారు. మండలంలోని సత్తెక్కపల్లి, ఆత్మనగర్, ఆత్మకూర్, ఎఎస్ఆర్ తండా గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిపి మారుసాయిరెడ్డి శనివారం ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మారు సాయిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం మద్దతు ధర ఇవ్వడం జరుగుతుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. అనంతరం ధాన్యం తేమశాతంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, ఎఎంసి చైర్మెన్ భారతి, డిపిఎం మల్లేష్, ఎపిఎం విమోచన, సర్పంచ్‌లు జరుపుల శ్రీనివాస్, రాజగౌడ్, చౌట్‌పల్లి లావణ్య అంజయ్య, టిఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, ఐకెపి సిసిలు సూరయ్య, పురుషోత్తం, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు సామాగ్రిని అందజేసిన కోలేటి సతీష్‌కుమార్

<u>వేములవాడ, ప్రభాతవార్త :</u>

వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజర్స్ ఆధ్వర్యంలో బెస్ట్ రన్నర్ ఎన్జీవో మెంబర్ కోలేటి సతీష్ కుమార్ దంపతులు ఒక ఎల్ఈడి టీవీ, 2 కంప్యూటర్లు, 2 అమి ప్లిఫైర్లు, సౌండ్ బాక్సులు, 2 గ్రీన్ చాక్ బోర్డులను అందజేశారు. జిల్లా విద్యాధికారి ధనాలకోట రాధాకిషన్ శనివారం వాటిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.సుహాసిని, మాజీ ఎంఈవో నందగిరి రాజేంద్రశర్మ, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కోడం జ్యోతి, డిప్యూటీ ఇంజనీర్ రఘునందన్, సిఆర్పీలు ఆకుల శ్రీనివాస్, గుడిసె సంతోషి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విహెచ్‌పి ఆధ్వర్యంలో హింంతచింతక్ అభియాన్ కరపత్రం ఆవిష్కరణ

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>



పట్టణంలో హింంతచింతక్ అభియాన్ కరపత్రాన్ని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి ముదుపు యాదిరెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈనెల 6 నుండి 20వ తేది వరకు ఇటి ట సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి విభాగ్ కార్యదర్శి రాములుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పోహర్ తుక్కారం, అల్లె మధు, వేములవాడ రాజశేఖర్, మర్రి భాస్కర్, సాయిరి రాంబాబు, గజం రాజు, కల్లెడ రోహిత్, శ్రీనివాస్, రఘుపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న జీవి రామకృష్ణారావు

<u>మానకొండూర్, ప్రభాతవార్త :</u>



మానకొండూరు మండలంలోని గంగిపల్లి గ్రామ శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, ప్రత్యేక పూజలు దేవాలయంలో శనివారం నిర్వహించారు. టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని మల్లిఖార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ముందుగా జీవీ రామకృష్ణారావుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ తాళ్ళపల్లి శేఖర్‌గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రామంచ గోపాల్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి సంపత్‌రెడ్డి, బండ రవీందర్‌రెడ్డి, బండ కృష్ణారెడ్డి, బండ మల్లారెడ్డి, మున్నూరు కాపు సంఘం ప్రెసిడెంట్, యాదవ సంఘం ప్రతినిధులు, ఒగ్గు పూజారులు, జిల్లాల వెంకన్న, జిల్లాల రాయమల్లు, వర్గోలు చంద్రమౌళి, దొమ్మెటి రాములుగౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ పంజాల శ్రీనివాస్‌గౌడ్, టీఆర్ఎస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ విడుమల సంపత్ లు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### పెద్దపల్లి దాసరి మనోహర్‌రెడ్డి


<u>ఎలిగేడు,ప్రభాతవార్త :</u>



రైతులు మద్యదళారులను తమ పంటను అమ్మి మోసపోవద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎలిగేడు మండల కేంద్రంలోని సహకార సంఘం వరి కొనుగోలు కేంద్రాన్ని ధూళికట్ట గ్రామంలోని సహకార సంఘం వరి కొనుగోలు కేంద్రం ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం మద్దతు ధర ప్రకటించి వడ్లను కొనుగోలు చేస్తుందని రైతులు వరి కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటలను అమ్ముకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక, ఎంపీప తానుపర్తి స్రవంతి,సర్పంచి బూర్ల సింధుజ, సర్పంచులు మాడ కొండల్‌రెడ్డి,ఐలయ్యయాదవ్,గుల్లే కావేరి, ఎలిగేడు, ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్లు గోపు విజయ భాస్కర్‌రెడ్డి, వేణుగో పాలరావు,కో ఆప్షన్ సభ్యుడు ఖలీల్ డిప్యూటీ తహసీల్దార్ రాముడు, ఐకెపి ఎపిఎం సుధాకర్,ఉపసర్పంచి కే వెంకటేశ్వరరావు,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, వ్యవసాయ అధికారి ఉమాపతి,టిఆర్ఎస్ నాయ కులు మోహన్‌రావు, మండిగ రాజనర్సయ్య, బద్దం తిరుపతిరెడ్డి,న్యాసరి పోచయ్య, నర్సేని సుధాకర్‌రావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

<u>కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :</u>



దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దని అమ్మా లని కోరుట్ల ఎమ్మెల్యే కల్వ కుంట్ల విద్యా సాగర్ రావు అన్నారు. మండలం లోని మోహన్ రావుపేట, గ్రామ ంలో చిన్నమెట్‌పల్లి పీఏసీఎస్, వెంకటాపూర్, చిన్నమెట్‌పల్లి మోహన్ రావుపేట గ్రామాల్లో పీఏసీఎస్, ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు జిల్లా కలెక్టర్ రవి కుమార్‌లు జడ్పీ చైర్మెన్ దావ వసంతలు శనివారం ప్రారంభిచారు. ఈఅలాగే మండలంలోని ఎఖీన్‌పూర్ పీఏసీఎస్ పరిధిలోని సంగెం నాగులపేట గ్రామాలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అదేశాల మేరకు జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్,ఎంపీపీ తోట నారాయణ,జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్,వైస్ ఎంపీపీ చీటి స్వరూప,పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నర్సా రెడ్డిలు కొనుగోలు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్,ఎంపీపీ తోట నారాయణ,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,సర్పంచులు భాస్కర్‌రెడ్డి, మల్లారెడ్డి,శారదలింగారెడ్డి,గంగరాజు,ముత్తయ్య,పీఏసీఎస్ చైర్మెన్లు నర్సా రెడ్డి, భూమయ్య,అదిరెడ్డి, అయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## జైజవాన్ ఫౌండేషన్ కార్యాలయం ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

జిల్లాలోని మాజి సైనికులు,సైనికుల సమస్యల పరిష్కరం కోసం కృషి చేయడం జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు అల్లె మహేష్ అన్నారు.శనివారం పట్టణంలోని సాయినగర్‌లో జైజవాన్ ఫౌండేషన్ కార్యాలయం జిల్లా అధ్యక్షుడు మహేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ జిల్లాలోని సైనికులకు సమస్యల పరిష్కరం కొసం జైజవాన్ ఫౌండేషన్ ప్రారంభించుకొవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్,ఉపాధ్యక్షుడు తుంగ పవన్ కుమార్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అధార్ కార్డు నవీకరణ సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



జిల్లాలో అధార్ కార్డు నవీకరణ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియెగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలో అధార్ నవీకరణ వాల్‌పోస్టర్‌లను కలెక్టర్ అనురాగ్ జయంతి అవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2015 అధార్ కార్డు కంటే ముందు పొందిన వారు తగిన గుర్తింపు పత్రంతో స్థానికతను మరోసారి అప్డేట్ అవకాశం ఉందని అన్నారు.యూఐడిఏఐ అదేశాల ప్రకారం సంబంధిత పత్రలతో అధార్ నమోదు కేంద్రాలను సంప్రదించాలన్నారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియెగం చేసుకోవాలని సూచించారు. అధార్ కేంద్రాల నిర్వహకులకు అదేశాలు జారి చేసి పర్యవేక్షన చేయాలని ఈ డిస్ట్రిక్ మేనేజర్‌కు కలెక్టర్ అదేశాంచారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఇంచార్జి డిఆర్‌వో టి శ్రీనివాస్,వేములవాడ అర్‌డివో పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్‌తో అధిక లాభాలు

### వ్యవసాయ అధికారి ప్రత్యూష

ఎలిగేడు,ప్రభాతవార్త :



రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే ఆయిల్ ఫామ్ సాగుపై శ్రద్ధ పెట్టాలని జూలపల్లి వ్యవసాయ అధికారి ప్రత్యూష అన్నారు. శనివారం తెలుకుంట గ్రామంలో ఆయిల్ పంప్ పంటపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రత్యూష మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగులో ఇతర పంటలను వేసుకొని లాభాలను పొందవచ్చు అన్నారు. ఆయిల్ ఫామ్ పంట వేసుకోవాలని ఆసక్తి ఉన్న రైతులు వ్యవసాయ అధికారులను ఉద్యాన వనశాఖ అధికారులను సంప్ర దించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరసింహం,రైతుబంధు సమితి కోఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి,చొప్పరి శేఖర్,కనకయ్యా, వ్యవసాయ విస్తరణాధికారి జి.కిరణ్ మైలతో పాటు రైతులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్ పూర్ పోలీసులు శనివారం మండలంలోని పలు ఏరియాలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మూడు చలాన్లు, అంతకంటే ఎక్కువ ఉన్న వాహనాలను గుర్తించి పట్టుకొని వారితో చల్లాన్లు కట్టించి వదిలివేశారు. మూడు కంటే ఎక్కువ చలాన్లు ఉన్న వాహనాలను గుర్తించి పట్టుకోవడం జరుగుతుందని, చలాన్లు కట్టని వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్ఐ షేక్ మస్తాన్ తెలిపారు. ప్రతీఒక్క వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటించాలని, అన్ని ధ్రువీకరణ పత్రాలను ఉంచుకోవాలని, అంతేగాకుండా నిత్యం వాహనంపై ఉన్న చలాన్లను తెలుసుకొని ఉంటే ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలని సూచించారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో వాల్‌పోస్టర్ అవిష్కరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్‌పొ వాల్‌పోస్టరును శనివారం టెక్స్‌టైల్స్ కార్పొరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ గుడూరి ప్రవిణ్ అవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ నెల 18,19,20 తేదిలో హైదరాబాద్ కెబిఆర్ కన్వెన్షన్‌లో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోలో జిల్లాలోని ఫోటో గ్రాఫర్‌లు పాల్గొని వాటి యెక్క టెక్నలాజిని నేర్చుకోవాలని అన్నారు.రాష్ట్రంలోని పోటో గ్రాపర్‌లు ఎన్‌పోలో పాల్గొంటారని అన్నారు.నైపుణ్యంతో పోటో గ్రపిలో ముందుకు వెళ్ళలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్,బోడ రవీందర్,సురేష్, ప్రకాష్, బాబుకృష్ణ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలిప్ ఫండ్ చెక్కుల పంపిణి



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

పట్టణంలోని 13వ వార్డులో సిఎం రిలిఫండ్ చెక్కులను అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ శ్రీకాంత్ శనివారం లబ్ధి దారులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యంకు ఎంతో ఉపయెగ పడుతుందని అన్నారు.వార్డులోని లబ్దిదారులు వద్దకు వెళ్లి చెక్కులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు రాగుల నరేష పాల్గొన్నారు.

## టిడి వ్యాక్సినేషన్ టీకాలు వేయించుకోవాలి

### ఎంపీపీ కూసుమట్ల రమాదేవి

ఎలిగేడు,ప్రభాతవార్త :



పిల్లలకు ధనుర్వాతం కంటస్ఫూర్తి లాంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా తెలంగాణ ప్రభుత్వం టిడి వాక్సినేషన్ టీకాలను వేస్తుందని ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అన్నారు.శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల టాస్ఫూర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడవ తేదీ 19వ తేదీలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులకు వైద్య సిబ్బంది టీకాలు వేస్తారని తెలిపారు. విద్యార్థులకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎలాంటి వ్యాధులు రాకుండా టీకాలు ఉపయోగపడతాయి అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వేణుగోపాలరావు, తహసీల్దార్ అబూబుకర్ ఇన్చార్జి ఎంఈఓ కవిత,వైద్యాధికారి సంపత్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కాల్వశ్రీ రాంపూర్,ప్రభాతవార్త :



రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకో వాలని కాల్వశ్రీరా ంపూర్ మండల అధ్యక్షుడు నూనేటి సంపత్,జడ్పిటిసి వంగలకు తిరుపతిరెడ్డి,పిసి పిసిసిఎస్ చైర్మన్ చదువు రామ చంద్రారెడ్డి కోరారు. శనివారం మండలంలోని అసన్న పల్లె మడిపల్లి అంకంపల్లి చిన్నరాతుపల్లి, పెద్దరాతుపల్లి,పందిళ్ళ,మల్యాల గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఆనంతరం వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకొని రైతులు బాగుపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు, తెరాస నాయకులు పాల్గొన్నారు.




## కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని అముకోవాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:




ప్రభుత్వం ఏర్పాటు చేసిన సింగిల్‌విండో కొనుగోలలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వ ధరను పొందాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దేవునిపల్లి, కొదురుపాక, నారాయణపూర్, సుద్దాల, అల్లిపూర్, కనుకుల, తోగార్రాయి, మంచరామి తదితర గ్రామాల్లో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూ సొసైటీలతో రైతులు లబ్ధి పొందుతున్నారన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం మద్ధతు ధర కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్లు దేవరనేని మోహన్‌రావు, గడ్డం మహిపాల్‌రెడ్డి, కోట వీణరాజమల్లారెడ్డి, జూపల్లి సందీప్‌రావు, సర్పంచ్‌లు అనంతరెడ్డి, సాగర్‌రావు, అంజయ్య, కోమలత, సీఈఓలు శంకరయ్య, రమేష్, సతీష్, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లు సతీమణి మృతి బాధాకరం

### : పద్మశాలి ఉద్యోగ సంఘం

రామగిరి, నవంబర్05, ప్రభాతవార్త



తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్ల సతీమణి మృతి బాధాకరమని పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు అన్నారు. ఈ సందర్భంగా వారు శనివారం సంతాపం ప్రకటించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో గత నెల 23పెద్దపల్లి జిల్లా నూతన కమీటీ ఎన్నిక రామగిరి మండలంలోని జరిగిన విషయం విధతమే, కాగా ఈ నూతన కటీమీల్లో రామగిరి మండలంకు చెందిన జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు తుమ్మ మధుసూధన్, ప్రధాన కార్యదర్శి కొలిపాక సారయ్యల ఆధ్వర్యంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్ల ఇంటికి వేళ్ళి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా నూతన కమీటి అధ్యక్షులు తుమ్మ మధుసూధన్ మృతికి గల కారణాలను తెలుసుకున్న ఆయన రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లును ఓదార్చు. ఆయన వేంట కోశాధికారి కొలిపాక నగేష్, బీఆర్ఎస్ నాయకులు గుండు ప్రభాకర్, తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మాదాపూర్ గ్రామంలో ఇటివల విద్యుత్ ప్రమాదంతో అరికుప్పల శిరీష వెంకటిల గుడిసె కాలిపోగ సర్పంచ్ దారిశెట్టి రాజేష్ పరామర్శించి 10వేల రూపాయాల ఆర్థిక సహాయం చేసి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పిస్తాని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఎంపీటీసీ కృష్ణారెడ్డి,పీఎసీఎస్ చైర్మెన్ అదిరెడ్డి, ఉపసర్పంచ్ మల్లారెడ్డి,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**- నాణ్యమైన ధాన్యంపై తప్ప తాలు పేరుతో కటింగ్ సహించేది లేదు**

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఎల్లప్పుడు ఉంటుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో శనివారం చల్‌గల్ వ్యవసాయ మార్కెట్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.అనంతరం చల్‌గల్ గ్రామంలో సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన ఇద్దరు లబ్దిదారులకు మంజూరైన రూ.50 వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే,జెడ్పి చైర్‌పర్సన్.ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కంటే రాష్ట్రంలో పంటల సాగు విస్తీర్ణం దిగుబడి పెరిగిందని తెలిపారు.జగిత్యాల నియోజకవర్గ పరిధిలో గతంలో 20 వేల ఎకరాల్లో సాగు అయితే నేడు వర్షాకాలంలో 65 వేల ఎకరాల్లో వరిధాన్యం సాగు చేస్తున్నారని అన్నారు.



**జగిత్యాల మండలంలో 25వేల ఎకరాల్లో వరిసాగు చేస్తున్నారు...:** ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యే వరకు రైతుల పక్షాన ఉండి సక్రమంగా నిర్వహించే భాధ్యత అధికారుల,ప్రజా ప్రతినిధుల,మహిళ సంఘాలదేనని పేర్కొన్నారు.దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రభుత్వ అధికారుల జీతాలు తెలంగాణలో ఉన్నాయని,నేడు దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందని,ఇందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయ రంగంలో తీసుకున్న గొప్ప నిర్ణయాలే కారణమని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా నీటి లభ్యత,మిషన్ భగీరత,మిషన్ కాకతీయలో భాగంగా చెరువుల పూడిక తీసి చెరువులు నింపడం,24 గంటల కరెంటు,ఎరువులు సకాలంలో అందించడం వల్లనే సాధ్యమైందని అన్నారు.


**రైతు జీవన విధానంలో నేడు మార్పు వచ్చింది...:** నేడు రైతుకు రాత్రి పూట పొలం వద్ద టార్చి లైట్‌తో పని లేకుండా చేసిన గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి కెసిఆర్‌అని,రాష్ట్రంలో 57 వేల కోట్లు రైతుబంధు,43 లక్షల మంది రైతులకు ప్రతిఏటా రైతు భీమా ద్వారా రైతులకు భరోసా కల్పిస్తున్నారని అన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూకల ఎగుమతిని బయటి దేశాలకు నిషేదం విధించిందని,బియ్యం ఎగుమతిపై 20 శాతం సుంకం విధించడం ద్వారా రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక నిర్ణయాలపై మీడియా ప్రతినిధులు ప్రజలకు తెలియజేయాలని కోరారు.

**రైతు పక్షపాతి సిఎం కెసిఆర్...:** జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఉద్యమకాలం నుండే రైతుల కోసం అనేక పథకాల రూపకల్పన చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి కెసిఆర్ అని,రైతులను ఆదుకోవాలని సంకల్పంతోనే అనేక కార్యక్రమాలు నేడు రాష్ట్రంలో అమలు అవుతున్నాయని,ధాన్యం కొనాలని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధులు కోరితే కేంద్ర మంత్రులు తెలంగాణ ప్రజలు నూకలు తిని బతకాలని అవహేళన చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నక్కల రాధ,సర్పంచ్ ఎల్ల గంగనర్సు రాజన్న, రైతుబంధు సమితి కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ అసిఫ్, ఉప సర్పంచ్ పద్మతిరుపతి,డిసిఓ రామాంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్, సిఈఓ వేణు,పాక్స్, ఎఎంసి డైరెక్టర్లు, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పోలీసులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**- డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పోలీసులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ సూచించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో గోదావరిఖని సబ్ డివిజన్ సివిల్ పోలీస్, ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందికి వీక్లీ పరేడ్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్ హాజరై పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి తరువాత సిబ్బందితో కలిసి యోగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతీ రోజూ ఉదయాన్నే కనీసం ఒక అరగంట యోగా, ధ్యానం, నడక ఏదో ఒకటి చేయాలని, కొన్ని నిమిషాల పాటు ధ్యాన్యం చేస్తే మనం ఉత్సామంగా ఉంటామని యెప్పారు. సాధ్యమైనంత వరకు బయట ఆహారం తినడం మానేయాలని, రెగ్యూలర్‌గా హెల్త్ చెకప్ చేసుకోవాలని అడ్మిన్ డిసిపి సూచించారు. ఈ పరేడ్‌లో ట్రాఫిక్ ఎసిపి





బాలరాజ్, ఎఆర్‌ఎసిపి సుందర్ రావు, ఆర్‌ఐలు మధూకర్, శ్రీధర్, విష్ణు ప్రసాద్, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ రమేష్‌బాబు, గోదావరిఖని టూటౌన్ సిఐ అబ్జాలోద్దిన్, రామగుండం సిఐ కణత లక్ష్మినారాయణ, రామగుండం ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ, ఆర్ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

## ఉత్సాహంగా, ఉల్లాసంగా ఆల్ఫోర్స్ ఫాంటసీ-2022

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్యతో పాటు పలు విలువల పట్ల అవగాహన కల్పించి విజయాలు సాధించే విధంగా ప్రోత్సహించాలని జగిత్యాల డిఎస్పీ రత్నపురం ప్రకాష్ పేర్కొన్నారు.జగిత్యాల ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేంధర్ రెడ్డితో కలిసి శనివారం జగిత్యాల పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో వేడుకగా ఆల్ఫోర్స్ ఫాంటసీ-2022 పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా సాంస్కృతి ప్రదర్శన కార్యక్రమాలను సంప్రదాయకంగా జ్యోతి ప్రజ్వలన చేసి విద్యకు విలువైన జ్ఞాన సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి విద్యార్థుల కేరింతల మధ్య కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ కలల పట్ల ఆసక్తి పెంపొందించడం చాలా అవసరం ఉందని తెలిపారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడానికై ఎంతగానో ఆసక్తితో ఉండాలని తెలుపుతూ వాటివల్ల పట్ల దృష్టి సాధించారని కోరారు.మన దేశ చరిత్ర విభిన్న కలలకు విశిష్టమైనది గుర్తిస్తూ,మన దేశంలో ఉన్నటువంటి కలలు,సంప్రదాయాలు అన్నీ దేశాలలో అవలంభిస్తున్నరన్నారు.విద్యార్థులకు వార్షిక ప్రణాళిక భాగంగా వివిధ కళాల నైపుణ్యాలు కార్యక్రమాలను దశలవారీగా నిర్వహించాలని మరిన్ని ప్రోత్సహం అందించాలని







చెప్పారు.విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలు సైతం నిర్వహిస్తూ వారిలో దాగినటువంటి ప్రతిభను వెలికి తీసి ఉత్సాహంగా తయారు చేయాలని కోరారు.డా.వి నరేంధర్‌రెడ్డి చేసే కృషి చాలా విశిష్టమైనది,తెలంగాణ విద్యా రంగానికి దిక్సూచి అని చెప్పడంతో ఎటువంటి సందేహం లేదన్నారు.విద్యార్థులను ఉత్సాహంగా తీర్చిదిద్దుతున్న వారికి అభినందనలు తెలిపారు.ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేంధర్‌రెడ్డి మాట్లాడుతూ 2020,2021 కరోనా వలన తీవ్రనష్టం జరిగిందని మరి విద్యార్థులు ఎంతో కోల్పోయారని విచారణ వ్యక్తం చేశారు.కానీ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ప్రణాళిక బద్దంగా విద్యార్థులు దాగినటువంటి ప్రతిభను సృజనాత్మకతను వెలికి తీయడానికే తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల కృషి చేశారని,వారికి కావలసినటువంటి వనరులు కల్పించి అద్భుతాలు సృష్టించామని తెలిపారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని రంగాల్లో ప్రోత్సాహక ఇస్తున్నామని తెలుపుతూ ప్రతి విధ్యార్థి లక్ష్యం వైపు అడుగులు వేయాలని సూచించారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన ఊర్వశి,ఊర్వసి టేక్‌ఇట్ ఈజీ ,చెలియా చెలియా, స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం,నృత్యాలు చాలా ఆకర్షించాయి. విద్యార్థులు చేపట్టినటువంటి నవ్వుతో జబర్ధస్త్ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉసిరి చెట్టు కాయకు ఎంతో ప్రాధ్యానత

**- కార్తీకమాసంలో ఉసిరి యొక్క ప్రాముఖ్యత**

**- ఉసిరిచెట్టు క్రింద దీపారాధన ఎందుకు చేస్తారు...?**

**- వనభోజనాల ప్రాముఖ్యత ఏమిటి...?**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కార్తీకమాసం వచ్చిందంటే చాలు వనభోజనాల కోసం ఉసిరిచెట్టు ఎక్కడవుందా అని జనులు అన్వేషిస్తుంటారు. ఈ మాసంలో ఎంతో పవిత్రమైనదిగా పూజించే ఉసిరి చెట్టు కింద ఒక్క పూటైన భోజనం చేయాలన్నది హైందవ సంప్రదాయం. అందుబాటులో చెట్టు లేకపోతే దాని కొమ్మయినా వెంట తీసుకువెళ్లి మరీ భోజనం చేస్తుంటారు. ఎందుకంటే కార్తీకమాసంలో శ్రీ మహావిష్ణువు,లక్ష్మిదేవి ఇద్దరూ కొలువై ఉంటారన్నది విష్ణుపురాణ కథనం.ఉసిరిని భూమాత గాను కొలుస్తారు.దేవదానవ సంగ్రామంలో కొన్ని అమృత బిందువులు పొరపాటున భూమ్మీద పడటంతో పుట్టిందే ఉసిరి అన్నది ఓ కథనం.ఏది సకల మానవాళిని రక్షిస్తుందని విశ్వసిస్తారు.వృధ్యాప్యాన్ని దరిచేరనివ్వని ఔషద మొక్కలలో ఉసిరికి ఉసిరే సాటి అని చెపుతుంది.ధాత్రి అంటే ఉసిరిక.ఉసిరిక లక్ష్మిదేవికి ఆవాసమై ఎంతో ఇష్టమైనది.కార్తీకమాసంలో ఈ ఉసిరిక వృక్షం కింది భోజనం చేయడం ఎంతో అదృష్టాన్నిస్తుంది.ఉసిరి వృక్షం మొదట్లో ధాత్రీదేవిని,దామోదర స్వామిని పూజించి,మధుర పదార్ధాలను నివేదించాలి.బంధుమిత్రులతో కలిసి ఉసిరిక చెట్టు ఉన్న వనంలో భోజనాలు చేయడం వనభోజనాలుగా ప్రసిద్ధి.ఉసిరి చెట్టుకి ఎనిమిది వైపులా దీపాలు పెట్టి ఎనిమిది ప్రదక్షిణలు చెయ్యాలని,ఈ ఉసిరి ప్రతితో విష్ణువుకి పూజ చెయ్యాలని పెద్దలు అంటుంటారు.ఈ కాలంలోనే ఉసిరి కాయలు బాగా వస్తాయి.ఉసిరి మన ఆరోగ్యానికి సంజీవినిలాంటిది. రోజూ ఉసిరి ఏదో ఒక రూపంలో మనం తినాలి. అందుకే ఈ నెలలో ఈ చెట్టు దగ్గర దీపాలు, పూజలు, ప్రదక్షిణలు, వన భోజనాలు,అంటూ ఎక్కువసేపు ఈ చెట్టు దగ్గర గడపాలని అనేక కథనాలతో చెప్పారు.

## శిక్షణ కోసం శారీర దారుఢ్య పరీక్షలు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్‌స్పెక్టర్స్ నియామక వ్రాత పరీక్షలలో అర్హత పొందిన అభ్యర్థులకు సింగరేణి సేవా సమితి రామగుండం ఏరియా నందు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగుల, మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యుల పిల్లలకు, పరిసర ప్రభావిత గ్రామ ప్రజల పిల్లలకు, నిరుద్యోగులైన యువతీ, యువకులకు శారీర దారుఢ్యం నందు సింగరేణి సేవా సమితి ఆర్జీ 1 ద్వారా ఉచిత శిక్షణ తరగతులను జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో ప్రారంభం కానున్నాయని ఆర్జీ 1జిఎం కల్వల నారాయణ తెలిపారు. శిక్షణకోసం శారీద దారుఢ్య పరీక్షలను ఈ నెల 7న నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9గంటలకు షాట్స్, టీ షర్ట్స్, షూష్ వేసుకొని హాజరు కావాలని ఆయన సూచించారు.

## రోడ్డుపై పారుతున్న రేకొండ చెరువు తూము నీటి లీకేజీ

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ ఊర చెరువు తూము లేకేజీ ద్వారా నీరు రోడ్డుపై పారుతున్న దృశ్యం ప్రభాతవార్త కెమెరాకు శనివారం రోజున చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని నెలల నుండి బుర్ర తూము లీకేజీతో నీరు రోడ్డుపై పారుతున్న విషయం నిజమేనని తగిన మరామ్మత్తులు చేస్తే లీకేజీ అగుతుందని అంటున్నారు. ఒక వేళ మరామ్మత్తు జాప్యం జరిగితే లీకేజీ మరింతగా పెరిగి చెరువు నీటికి ప్రమాదం పొంచి ఉండబోతుందని అంటున్నారు. ఈ విధంగా లీకేజీతో నీరు వృధాగా పోతే రానున్న వేసవి దృష్ట్యా నీటి కొరత ఏర్పడే ప్రమాదం కూడా ఉంటుందని రేకొండ గ్రామస్థులు అంటున్నారు.



## వైభవంగా మంగళ కైశిక ద్వాదశి వ్రత వేడుకలు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో చెన్నకేశవస్వామి ఆలయంలో మంగళ కైశిక ద్వాదశి వ్రత వేడుకలను వైభవోపేతంగా నిర్వహించారు. శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం హిందుధర్మ ప్రచార సమతి ఆధ్వర్యంలో మంగళకైశిక ద్వాదశి వత్రం వేడుకలను వేధ మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగా వైభవంగా నిర్వహించారు. ప్రతి యేటా క్షీరాబ్ధి ద్వాదశి పురష్కరించుకోని తిరుమల దేవస్థానం వారు గ్రామాల్లో ప్రతి ఒక్కరితో పాటు అన్ని కులాల వారికి ఆలయ ప్రవేశాలు కల్పించేందుకు ఈ వత్రాలను నిర్వహస్తుంటారు. దీంతో వ్రతం పూర్తి అయిన తర్వాత స్వామి వారి తీర్థ ప్రసాదాలను భక్తులు స్వీకరించి, స్వామి కృపకు పాత్రులయ్యారు. ఈ వేడుకల్లో ఆలయ అర్చకులు మంగళగిరి లక్ష్మయ్య, మంగళగిరి కిష్టయ్య, మంగళగిరి వేణులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమాజానికి ప్రభుత్వం కృషి

కోనరావుపేట,ప్రభాతవార్త



కేసీఆర్ ప్రభుత్వం ఆరోగ్య సమాజం కృషి చేస్తుందనీ టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, సర్పంచ్ మాల్యాల దేవయ్య అన్నారు. శనివారం కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీ అవరణలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందించే ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్‌సీడీ పథకం ద్వారా ప్రభుత్వం షుగర్ వ్యాధి, బీపీ ఉన్న వారికి నెల రోజులు సరిపడా మందులను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఈ పథకంను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారనీ అన్నారు. దీనిని వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ మహేందర్‌కి ఘన సన్మానం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చిన నూతన ఎస్ఐ ఏ. మహేందర్‌ను బాయమ్మపల్లి ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గిరాం సాంబ మూర్తి, హరిపురం ఉప సర్పం చుల ఫోరం ఉపాధ్యక్షులు గ్యారవేణి నాగరాజు, పోత్కపల్లి ఉప సర్పంచుల ఫోరం కార్యదర్శి వంగ శ్రీనివాస్, పిట్టల ఎల్లయ్యపల్లి ఉప సర్పంచుల ఫోరం కోశాధికారి వేల్పుల సరోజన ఐలయ్యలు శనివారం ఘనంగా సన్మానించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు**
**-జెడ్‌పిటిసి పుల్కం అనురాధ**

ప్రభాతవార్త,గంగాధర



ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని, కొను గోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకో వాలని గంగాధర జెడ్‌పిటిసి సభ్యు రాలు పుల్కం అనురాధ అన్నారు. మండలం లోని ఆచంపల్లి గ్రామంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని దళా రులకు అమ్మవద్దని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. ఎగ్రేడ్ 2060, బిగ్రేడ్ 2040 మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహకులు రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకో వాలన్నారు. ధాన్యాన్ని వెంటవెంట తూకం వేసి మిల్లర్లకు తరలించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కొండగట్టు ఆంజనేయ దేవాలయం డైరెక్టర్ పుల్కం నర్స య్య, సర్పంచ్ కొంకటి శంకర్, ఎంపిటిసి కోలపురం లక్ష్మణ్, నాయకులు ఆకుల మధుసూధన్ రైతులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలి

**- ఎంపీపీ పడగల మానస, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్**

తంగళపల్లి, ప్రభాతవార్త :




తంగళపల్లి మండలంలోని బద్దెనపల్లి, రామన్నపల్లె, లక్ష్మీపూర్, బస్వాపూర్, తాడూర్, అంకుషాపూర్, పాపయ్యపల్లె గ్రామాలలో సిరిసిల్ల ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ పడగల మానస ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రా ల్లోనే ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులకు తెలియ జేశారు. రైతుల కోసం రైతుబంధు, రైతు భీమా వంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిం దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణా రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, సర్పంచులు ఆత్మకూరి రంగ య్య, గొడిసెల నీరజ ఎల్లయ్య, కొయ్యడ ఎల్లవ్వ నాంపల్లి, మిట్టపల్లి పద్మ జవహర్‌రెడ్డి, నక్క రేవతి కొమురయ్య, సురభి సరిత నవీన్‌రావు, ఎంపీటీసీలు చిలువేరి ప్రసూన నర్స య్య, పూర్మాని కనకలక్ష్మి లక్ష్మారెడ్డి, కరికవేణి కుంటయ్య, దుర్గాప్రసాద్, ప్యాక్స్ డైరెక్టర్లు మిరాల భాసనకర్ యాదవ్, పన్యాల ప్రమీల, సత్తు వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతే మహేష్ యాదవ్, వివిధ గ్రామాల నాయకులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి సిఎం కెసిఆర్ నాయకత్వం వహించేలా ఆశీర్వదించాలి

**- వెంకటేశ్వర స్వామిని వేడుకున్న రామగుండం ఎమ్మెల్యే**

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశానికి సిఎం కెసిఆర్ నాయకత్వం వహించేలా వెంకటేశ్వర స్వామి వారు ఆశీర్వదించాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వేడుకున్నారు. శనివారం తన కుమారుడు, కోడలు కోరుకంటి మణిదీప్ లక్ష్మి స్నేహిత కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న సిఎం కెసిఆర్ దేశ రాజకీయాల్లో రాణించాలని కోరుకున్నారు. సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, కొప్పుల ఈశ్వర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ఆయన వేడుకున్నారు.

## జమ్మికుంట కాంగ్రెస్ నాయకులను అభినందించిన రాహుల్ గాంధీ

జమ్మికుంట, ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, పూదరి శివకుమార్ గౌడ్, ఇతర కాంగ్రెస్ నాయకులను రాహుల్ గాంధీ అభినందించారు. రాహుల్ గాంధీని జమ్మికుంట కాంగ్రెస్ నేతలు పత్తి కృష్ణారెడ్డి, పూదరి శివకుమార్ గౌడ్ రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో పనిచేసిన వారితో శనివారం రాహుల్ గాంధీ జోగిపేట అందోల్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన నాయకులను అభినందించారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**- మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్ధతు ధర పొందాలని మానకొండూరు ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ సూచించారు. మొగిళిపాలెం, పర్లపల్లి, రేణికుంట, నల్లగొండ, కొత్తపల్లి, నుస్తులాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు



కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభించారు. రైతులకు నష్టం కలగకూడదని ఆలోచనతో సిఎం కేసీఆర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సిపిసిఎస్ అధికారులు సూచించారు. ఆకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున టార్పలిన్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నుస్తులాపూర్ సహకార సంఘం చైర్మన్ అల్వాల కోటి, వైస్ ఎంపిపి ల్యాగల వీరారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్, ఆత్మ కమిటి చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, సర్పంచులు, శోభ, సుస్మితా రెడ్డి, కొమురయ్య, భారతి, ఎంపిటిసిలు, రైతులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

మంథని - ప్రభాతవార్త



మంథని డివిజన్‌లోని పలుమండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు శనివారం ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. దీనిలో భాగంగా మంథని మండలంలో 20మందికి, కమాన్‌పూర్ మండలంలో 12 మందికి, రామగిరి మండలంలో 28మందికి, పాలకుర్తి మండలంలో 110మందికి కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రలో రాహూల్‌గాంధీతో సోషల్‌మీడియా ఇంఛార్జీ అనిల్

మంథని - ప్రభాతవార్త



కాంగ్రెస్‌పార్టీ అధినేత రాహూల్‌గాంధీ ప్రతిష్టాత్మకంగా కన్యకుమారి నుండి కాశ్మీర్‌వరకు చేపట్టిన భారత్‌జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మంథని సోషల్‌మీడియా ఇంఛార్జీ ఇందారపు అనిల్ కాంగ్రెస్ అధినేత రాహూల్‌గాంధీతో కలసి కొద్దిసేపు పాదయాత్రలో పాల్గొన్నారు. భారతదేశానికి కాబోయే ప్రధాని రాహూల్‌గాంధీని జోడో పాదయాత్రలో కలసి మాట్లాడి అతనితో కలసి నడిచే అవకాశం ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ద్వార కలిగిందని ఈ సందర ్బంగా ఆయన తెలిపారు. ఈ సందర్బంగా ఆయన ఎమ్మెల్యే శ్రీదర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ కౌన్సిలర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

మంథని - ప్రభాతవార్త



మున్సిపల్ కౌన్సిలర్లకు తెలంగాణ ప్రభుత్వం పెన్షన్ సౌకర్యంతో పాటు రూ.15000 గౌరవ వేతనం చెల్లించాలని కోరుతూ రాష్ట్ర పురపాలక కౌన్సిల్ ఫోరం అధ్యక్షుడు భూక్యా రామునాయక్ శనివారం పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కౌన్సిలర్‌కు రూ.5వేల పెన్షన్‌తో పాటు హెల్త్‌కార్డు సౌకర్యం కల్పించాలని కారోరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించాలన్నారు. మున్సిపాలిటిలో ప్రతి వార్డుకు స్లమ్ ఏరియాలను అభివృద్ది చేయటానికి రూ.50లక్షలు ప్రత్యేక నిధులను కేటాయించాలన్నారు. మున్సిపల్ కొత్త చట్టంపైన కౌన్సిలర్లకు అవగాహన కల్పించటానికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా అభివృద్ది చెందిన మాడల్ మున్సిపాలిటీల సందర్శనలకు తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పాఠశాల గ్రంధాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో అక్షర విజ్ఞానాన్ని కలుగచేయటానికి రూం టు రీడ్ స్వచ్చంద సంస్థ అక్షరాస్యత కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా శనివారం మంథని పట్టణంతో పాటు మండలంలోని ధర్మారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాప్రణాళిక క్యాలెండర్‌తో పాటు వర్క్‌బుక్‌లను విద్యార్థులకు అందించారు. ఈ సందర్బంగా జిల్లా గ్రందాలయాల కోచ్ ప్రవీణకుమార్, రామంచంద్రం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అక్షరాస్యతా కార్యక్రమాన్ని పెంపొందించటానికి బొయింగ్ సౌజన్యంతో 1నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు విద్యా ప్రణాళిక క్యాలెరండ్‌తో పాటు వర్క్‌బుక్స్‌లను అందించటం జరుగుతుందన్నారు. ప్రతివిద్యార్థి పఠనాకృత్యాలను అలవాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా పాఠశాల గ్రందాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లోకే రాజ్‌పవన్, ఉపాధ్యాయులు మైధిలీ, రమేశ్‌కుమార్, మమత, రజిత తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో విజయం సాధిస్తాం

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీపీ జనగామ శరత్‌రావు మాట్లాడుతూ మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించి ముఖ్యమంత్రి పీఠాన్ని మళ్లీ కైవసం చేసుకుంటామని అన్నారు. మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ ఎంపీటీసీ 1 ప్రాంతంలో ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొనడానికి వెళ్ళిన మాకు సుమారు ఇరవై ఎనిమిది రోజుల పాటు అక్కడి ప్రజల నుండి లభించిన ఆదరణ మాటల్లో చెప్పలేనిదని కేవలం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, కార్యక్రమాల వల్లనే ప్రజల్లో అంత అభిమానం చొరగొన్నామని ప్రతి ఇంట్లో ఓ పెద్ద కొడుకుగా అక్కడి ప్రజల గుండెల్లో కేసీఆర్ చెరగని ముద్ర వేసుకున్నారని అది చూసి ఓర్వలేని వారు రాజకీయంగా దెబ్బతీసేందుకు ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం జరిపినట్లు వార్తలు రావడం అందరికీ తెలిసిందేనన్నారు. అక్కడి ప్రజల ఆదరణ మరువలేనిదని అది చూశాక ఇప్పుడు కూసుకుంట్ల విజయం భవిష్యత్తులో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే నమ్మకం రెట్టింపు అయిందని తెలుపుతూ సిరిసిల్ల నియోజకవర్గం నుండి వెళ్ళి మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం ప్రచారం నిర్వహించిన ప్రతీ టిఆర్ఎస్ కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, బైతి నవీన్ పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేద్దాం...

ముస్తాబాద్, ప్రభాతవార్త :



భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఈ నెల 13 ఆదివారం రోజున ధరణి వెబ్‌సైట్, నూతన రెవెన్యూ చట్టం వల్ల ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలన్న ప్రధాన డిమాండ్‌తో తలపెట్టిన రైతు గర్జన-ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా రైతులంతా ఐక్యమై పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాలని రైతులను కోరుతూ మండల కేంద్రంలో పలు డిమాండ్లతో కూడిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సంఘ్ నాయకులు కరెడ్ల మల్లారెడ్డి, కొండం రాజిరెడ్డి, చర్లపల్లి సుధాకర్‌రెడ్డి, వరి వెంకటేష్, ఓరుగంటి తిరుపతి, పెద్దిగారి శ్రీనివాస్, కస్తూరి కార్తీక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ చతుర్ధశి సందర్భంగా రాజన్న ఆలయంలో అభిషేకాలు రద్దు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో వైకుంఠ చతుర్ధశి సందర్భంగా ఆదివారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అభిషేకాలు రద్దు చేశారు. రేవతి నక్షత్రం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్న నేపథ్యంలో అభిషేకాల రద్దు నిర్ణయం తీసుకున్నామని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు గమనించి సహకరించాలని అధికారులు కోరారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని పీపుల్స్ హాస్పిటల్‌లో ఓ పేషెంట్‌కు శస్త్ర చికిత్స అవసరం పడగా ఆ పేషెంట్ రక్తహీనత కలిగి ఉండడంతో అత్యవసరంగా బి పాజిటివ్ బ్లడ్ ఎక్కించాలని వైద్యులు సూచించారు. ఏం చేయాలో పాలుపోక హాస్పిటల్ పక్కనే ఉన్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వాహకుడు ఏదునూరి గోపితో తమ సమస్యను చెప్పుకోగా గోపి ఈ విషయాన్ని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశారు. రెడ్ బ్లడ్ వాట్సాప్ గ్రూపులోని సభ్యుడు స్పందించి పరిచయం లేకున్నా సిరిసిల్లకు చెందిన యువకుడు కామినేని సాయి శశాంక్ రాత్రి ఎనిమిది గంటల సమయంలో సిరిసిల్ల నుండి ముస్తాబాద్‌కు వచ్చి రక్తదానం చేసి మానవత్వం చాటుకోవడంతో హాస్పిటల్ నిర్వాహకులు వైద్యులు డాక్టర్ చింతోజు శంకర్, చింతోజు రాజారాంలతో పాటు గోపి, రాజు, రాహుల్, పేషెంట్ బంధువులు యువకుడిని అభినందించారు.

## టెక్స్‌టైల్ పార్కును సందర్శించిన నారాయణ గ్రూప్ ఆఫ్ విద్యార్థులు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని టెక్స్‌టైల్ పార్కును నారాయణ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్‌కు సంబంధించిన 150 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఇండస్ట్రీయల్ విజిట్‌లో భాగంగా టెక్స్‌టైల్ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా టెక్స్‌టైల్ పార్కు అసోసియేషన్ అధ్యక్షులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తర్వాత అత్యధికంగా ఉపాది. అందించేది టెక్స్‌టైల్ రంగం అని, ప్రస్తుతం ఉన్న కోర్సులతో పాటు టెక్స్‌టైల్‌కు సంబంధించిన విద్యా కోర్సులను కూడా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నాయని వెల్లడించారు. విద్యార్థులు అందరూ కూడా టెక్స్‌టైల్‌కు సంబంధించిన కోర్సులను కూడా అభ్యసించి, టెక్స్‌టైల్ ఇండస్ట్రీలను స్థాపించి మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా నేటి యువత, విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. అనంతరం టెక్నికల్ ఆఫీసర్ రమణ టెక్స్‌టైల్‌కు సంబంధించిన యూనిట్లను చూపించి ఇక్కడ ఉన్న ఇండస్ట్రీ గురించి, తయారవుతున్న వస్త్ర ఉత్పత్తులను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎడ్యూకేషన్ ఆఫీసర్ రమణ , పార్కు అభివృద్ధి అధికారి ముజాహిద్, యెల్లే లక్ష్మీనారాయణ, అంకారపు కిరణ్, బొద్దుల వేణు ప్రసాద్, దుబాల మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం

మల్యాల, ప్రభాత వార్త: రాబోయే ఎన్నికల్లో చొప్పదండి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. శనివారం ఆయన మల్యాలలో విలేకరులతో మాట్లాడుతూ... గత నెల 23 నుండి రాష్ట్రంలో కొనసాగుతున్న భారత్ జోడో యాత్రలో రాహుల్ పర్యటన సందర్భంగా లక్షలాది మంది ప్రజలు పాల్గొంటున్నారని, కాంగ్రెస్ పార్టీ పునర్ వైభవానికి స్వాగతం పలుకుతున్నారని అన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో ప్రజలు ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నారని వాటిని పరిష్కరించడంలో ఎమ్మెల్యేలు విఫలమయ్యారని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ప్రజలను మోసం చేయడంలో రాష్ట్రంలో టిఆర్ఎస్, కేంద్రంలో బిజెపి పోటీ పడుతున్నాయని కూడా ఆయన విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నందున రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రను సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, నాయకులు ఆదిరెడ్డి, శోభారాణి, లక్ష్మినారాయణ, శ్రీనివాస్ గౌడ్, గంగాధర్, లక్ష్మాచారి, శ్రీనివాస్, స్వామి రెడ్డి, వీరమల్లు తిరుపతి, అంజి, లక్ష్మారెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల ఎంపికలో అవకతవకలపై జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ జరిపించాలి

జమ్మికుంట, ప్రభాత వార్త:



రేషన్ డీలర్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని, అవకతవకలపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలని అన్నారు. ప్రభుత్వం రేషన్ డీలర్ల పరీక్ష నిర్వహించి అర్హులైన వారిని ఎంపిక చేయకుండా మార్కులు తక్కువ వచ్చి రాజకీయ అండదండలు ఉన్న వారిని ఎంపిక చేస్తున్నారని పరీక్షలు రాసిన అభ్యర్థులు ఆరోపిస్తున్న నేపథ్యంలో అర్హులను ఎంపిక చేయాలని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వద్దూరి వాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అర్హులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని బాధితుల పక్షాన తమ పార్టీ పోరాటానికైనా సిద్ధమని ఇలాంటివి జరగడం వల్ల ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పోతుందన్నారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ వెంటనే విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరారు.

# డిజైన్‌లో టూల్స్ కీలకం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ఫైనలియర్ విద్యార్థులకు " మిస్సైల్ సీకర్ - ఇంట్రడక్షన్ అండ్ రీసెంట్ అడ్వాన్సెస్ " అంశంపై డీఆర్డీవో సీనియర్ సైంటిస్ట్ యోగేష్ కుమార్ వర్మ శనివారం గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. డిజైన్ రంగంలో ప్రస్తుతం మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. డిజైన్‌కు టూల్స్‌పై విద్యార్థులు పట్టు సాధించాలని సూచించారు. ఇతర దేశాలకు సైతం మిసైల్స్‌ను ఎగుమతి చేస్తే శక్తి సామర్థ్యాలు మన దేశానికి ఉన్నాయన్నారు. అధునాతన టెక్నాలజీ అయిన యాక్టివ్ ఎలక్ట్రానికల్లి స్కానింగ్ ఆరే మిసైల్స్ తయారీలో భారత్ ముందంజలో ఉందన్నారు. ధనుష్, శౌర్య, ప్రహార్, బ్రహ్మోస్, అగ్నితో పాటు ఎంకె - 2, కే - 14, కే - 5 వంటి మిసైల్స్ భారత్ అమ్ము పొదిలో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు నేర్చుకోవడానికి సమయాన్ని కేటాయించాలని, కరికులం సబ్జెక్టులు మాత్రమే గాకుండా, మ్యాట్ ల్యాబ్, ఆర్ఎఫ్ సిస్టమ్ సిమరేషన్ వంటి టూల్స్ నేర్చుకుంటే విద్యార్థులకు డిజైన్ చేసేందుకు ఉపయోగపడతాయని వివరించారు. విద్యార్థులు బి.టెక్ ప్రాజెక్టులు చేసేటప్పుడు రియల్ టైం ప్రాజెక్టులు చేయాలని, స్వయంగా చేయాలే తప్ప, ప్రాజెక్టులు కొనుక్కోవద్దన్నారు. ఉద్యోగం సంపాదించేలా ప్రాజెక్టులు ఉపయోగపడాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. వానారావు, చైర్మన్ జువ్వాడీ సాగరారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

## మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని మానకొండూరు ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ సూచించారు. మొగిలిపాలెం, పర్లపల్లి, రేణికుంట, నల్లగొండ, కొత్తపల్లి, నుస్తులాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభించారు. రైతులకు నష్టం కలగకూడదని ఆలోచనతో సిఎం కేసీఆర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎస్ అధికారులు సూచించారు. ఆకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున టార్పలిన్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నుస్తులాపూర్ సహకార సంఘం చైర్మన్ అల్వాల కోటి, వైస్ ఎంపిపి ల్యాగల వీరారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్, ఆత్మ కమిటి చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, సర్పంచులు, శోభ, సుస్మితా రెడ్డి, కొమురయ్య, భారతి, ఎంపిటిసిలు, రైతులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు కాంటాలు మరిచారు

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలం ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా... కాంటాలు మరిచారని మండల సిపిటియు అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ అన్నారు. మండలంలో రైతులు వరికోతలు కోసి ధాన్యంను ఆరబోసి నెల రోజులు గడుస్తున్నప్పటికీ వరి ధాన్యం మెచ్యూర్ దశ చేరుకున్నప్పటికి కాంటాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోయే ప్రమాదం జరుగుతుందని, రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ప్రభుత్వం వెంటనే కాంటాలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ విషయంపై సెల్‌ఫోన్‌లో ముఖ్య నిర్వాహణ ప్రకాష్ రెడ్డిని వివరణ కోరగా స్పందించలేదు.

# దళారులనునమ్మిరైతులు మోసపొవద్దు..

-కోనరావుపేట,ప్రభాతవార్త

రైతులు పండించిన వరి ధాన్యంను దళారులకు విక్రయించి మోసపొవద్దని కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రాంమ్మోహన్‌రావు అన్నారు. శనివారం కోనరావుపేట మండలం రామన్నపేట గ్రామంలో కొలనూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను రైతులు పొందెందుకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలన్నారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కేంద్రాల్లో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్, ఎంపీటీసీ మల్లేశం, వైస్ చైర్మన్ కాశవేణి మహేష్, డైరెక్టర్లు నాగిరెడ్డి, శ్రీనివాస్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# దళిత బంధుతో ధనవంతులుగా ఎదగాలి

## జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం

జమ్మికుంట, ప్రభాత వార్త:



సిఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేసిన దళిత బంధు పథకాన్ని దళితులు సద్వినియోగం చేసుకుని ధనవంతులుగా ఎదగాలని జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం అన్నారు. మడిపల్లి గ్రామానికి చెందిన శీలం సారభద్రం స్వామికి చెందిన దళిత బంధు యూనిట్‌ను శనివారం జమ్మికుంట పట్టణంలో జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ శ్రీరామ్ శ్యాం హాజరై మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులను ఆర్థికంగా అభివృద్ధి సాధించే దిశలో పథకం ఏర్పాటు చేశారని వారు గుర్తు చేశారు. దళిత బంధు పథకం ఏర్పాటు చేసినందుకు తెలంగాణ సిఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్, మడపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు, వార్డు సభ్యులు శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు మైస మహేందర్, కుమార్, రాజయ్య, వెంకన్న, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

తిమ్మాపూర్, ప్రభాత వార్త: కరీంనగర్ జిల్లా అల్గునూర్‌లో గల ప్రైమరీ స్కూల్‌లో అల్లు అర్జున్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు తమ్మనవేణి అంజి యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ నల్ల శారద రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ....



విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా తమ పాఠశాలలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ అందజేసిన అంజి యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాప శ్రీనివాస్ రెడ్డి, చిల్లా పరుశురాం, గువ్వ సంతోష్, శ్రీనివాస్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటికో మిషన్ భగీరథ నల్ల కనెక్షన్లు

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలోని అంబాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పైపు లైన్ల ద్వారా శనివారం గ్రామంలోని ప్రతి ఇంటికి త్రాగునీరు నల్ల కనెక్షన్లు బిగించడం జరిగిందని గ్రామ సర్పంచ్ ముంజ వసంత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ త్రాగునీరు ప్రజలకు ఇంటింటికి ఇవ్వడం జరుగుతుందని గ్రామ ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మడ్డి రవి, గ్రామ పాలకవర్గం సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నంది రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి రవీందర్, కారోబారో లింగమూర్తి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు, విదేశీ యూనివర్శిటీలకు దేశంలో అనుమతి ఎందుకు




ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు5, ప్రభాతవార్త:

పీడీఎస్‌యు రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా రెండోరోజు విద్యాగోష్టిని ప్రతినిధుల సభలో నిర్వహించడం జరిగింది. ప్రతినిధుల సభను ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే స్వాగతోపన్యాసం చేస్తూ విప్లవ విద్యార్థి ఉద్యమాలకు పుట్టినిల్లు అయిన వరంగల్ నగరంలో పీడీఎస్‌యు రాష్ట్ర మహాసభలు నిర్వహించడం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైదని, పీడీఎస్‌యు మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మహాసభలో సమాజానికి ఉపయోగపడే చర్చలుజరిపి విద్యార్థులకు అండగా నిలవాలని తెలిపారు. అనంతరం ప్రతినిధుల మహాసభను అఖిలభారత విద్యహక్కుల వేదిక జాతీయ నాయకులు ప్రొఫెసర్ అనిల్ సద్గోపాల్ ప్రారంభిస్తూ మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు విదేశీ యూనివర్శిటీలకు ఎందుకు అనుమతులు ఇస్తున్నారో ప్రజలకుస్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ ఆర్థిక సామాజిక అసమానతలకు కారణం కానుందని, దీనికి వ్యతిరేకంగా పీడీఎస్‌యులాంటి విద్యార్థిసంస్థలు పోరాడుతున్నాయని వీరికి ప్రజల మద్దతు తెలుపాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎం.రవీందర్‌రెడ్డి, కె.గోవర్ధన్, రామకృష్ణ గనిరాజు, రాజశేఖర్, శరత్‌నాయకర్, ఎం.పరుశరామ్, విజయ్‌కన్నా, రాకేష్, ఎ.సాంబ, ఎం.సురేష్, రియాజ్, మంజుల, నాగరాజు, గణేష్, రత్నం పాల్గొన్నారు.

## బాధితురాలికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

నల్లబెల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త



నల్లబెల్లి మండలంలోని మేడపల్లి గ్రామానికి చెందిన ఆకారపు సమ్మక్క నివాస గృహం నిప్పంటుకొని కాలిపోగా మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం మేడపల్లి ఎంపిటిసి అచ్చమ్మ- మోహన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు వంగర వెంకన్న వారి ఆధ్వర్యంలో ఐదు వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వజ్జ సుజాత, కొమురయ్య, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆవులరనీల్, సోషల్ మీడియా ఇంచార్జి మంద చింటు, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆవుల ఐలయ్య, అనంతగిరి ఏకాంబరం, నర్సయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత దినచర్యలో భాగం కావాలి

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు5, ప్రభాతవార్త:



స్వచ్ఛత దినచర్యలో భాగం కావాలి అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ సెమినార్ హాల్‌లో ఎల్‌బీ కళాశాల జాతీయ సేవా పథకం వారం రోజుల ప్రత్యేక శీతాకాల శిబిరం (శనివారంనుంచి ఈనెల 11వరకు)ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ అధ్యక్షతన నిర్వహిస్తున్న కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతీ ఒక్క వాలంటీర్ స్వచ్ఛ సైనికులుగా పనిచేయాలన్నారు. క్రమశిక్షణతో షెడ్యూల్ ప్రకారం టార్గెట్ పూర్తి చేయాలన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయసేవా పథకానికి జాతీయస్థాయి గుర్తింపురావడంలో మీ రక్తదాన శిబిరాలు, క్లీన్ అండ్ గ్రీన్, ప్లాస్టిక్ ఏరివేత, కోవిడ్ సమయంలో చేసిన సేవలు ముఖ్య భూమిక వహించాయి అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ ఈసం నారాయణ మాట్లాడుతూ వారం రోజుల రపత్యేక శిబిరంలో ప్రతీ ఒక్క వాలంటీర్ క్రమ శిక్షణతో ముందుకు పోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లలిత, డాక్టర్ రాఘవేందర్‌రావు, డాక్టర్ శ్రీనివాస్ 130మంది ఎల్‌బీ కాలేజీ వాలంటీర్లు పాల్గొన్నారు.

## శాయంపేట టీఆర్ఎస్ శ్రేణులకు ధన్యవాదాలు

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

శాయంపేట, నవంబరు5, ప్రభాతవార్త:



మునుగోడు ఉప ఎన్నికలలో తెరాస అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ గతనెలరోజులుగా శ్రమించిన తెరాస మండల నాయకులకు,కార్యకర్తలకు అన్నిస్థాయిల్లో పార్టీశ్రేణులకు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శనివారం ధన్యవాదాలు తెలిపారు. తెరాస పార్టీ ఆదేశాల మేరకు తనతోపాటు శాయంపేట మండలం నుంచి వచ్చిసోలిపురం, చొల్లేడు పరిధిలోని పలు గ్రామాల్లో పెద్దఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించిన త నాయకులకు, ప్రజాప్రతినిధులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ సాగిసు_న్న పాలనను అక్కడి ప్రజలకు వివరించి పార్టీ గెలుపుకోసం పనిచేశారని అభినందించారు. తెరాస చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే ప్రభాకర్‌రెడ్డి విజయానికి దోహదపడనున్నాయని పేర్కొన్నారు. తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం తథ్యమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఈసందర్భంగా ధీమా వ్యక్తంచేశారు

## అవినీతి నిర్మూలనతోనే దేశాభివృద్ధి సాధ్యం సీపీ తరుణ్‌జోషి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



అవినీతి నిర్మూలనతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని సీసీ తరుణ్‌జోషి అన్నారు. శనివారం ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని కేంద్ర విజిలెన్స్ కమీషన్ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హనుమకొండ రిజినల్ ఆఫీస్‌లో విజిలెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశం కోసం అవినీతిరహిత భారతదేశం అంశంపై విజిలెన్స్ అవర్నెస్ 2022 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారతదేశ అభివృద్ధి ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యత ఎంతైనా ఉందన్నారు. అవినీతి అక్రమాలకు తావు లేకుండా నాణ్యత ప్రమాణాలతో చేపట్టే పనులతో దేశాభివృద్ధి సాధ్యమవతుందన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. అవినీతి రహిత భారతదేశ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కంకణబద్దులై ఉండాలని సూచించారు. అనంతరం హనుమకొండ చౌరస్తా నుండి పబ్లిక్ గార్డెన్ వరకు ఉద్యోగులతో వాక్ థాన్ ర్యాలీని సీపీ జెండా ఊపి ప్రారంభించారు.

## పాపయ్యపేటలో ఆరోగ్య శిబిరం

చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట గ్రామంలో శనివారం ఆరోగ్య అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్తులు తరళివచ్చారు. హెచ్ఐవి, ఏయిడ్స్, సు:ఖ వ్యాదులు, క్షయ తదితర వ్యాదులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా రిసోర్స్ పర్సన్ కే.జ్యోతి మాట్లాడుతూ సు:ఖ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ వంటివి ప్రాణాంతక వ్యాదులు అన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. అంతేగాక ప్రాథమిక స్థాయిలోనే వాటిని గుర్తించి మెరుగైన వైద్య సేవలు పొందాలన్నారు. దీనిపై వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, యువకులు ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఉప్పరి లక్ష్మి, ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ ప్రసాద్, సంస్థ జోనల్ సూపర్‌వైజర్ కుమారస్వామి, లింగన్న, వైద్య సిబ్బంది, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని భలోపేతం చేయాలి

దుగ్గొండి, నవంబర్ 5, ప్రభాతవార్త

గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని భలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలని ఎంసిపిఐయు జిల్లా నాయకులు నాగెల్లి కొమురయ్య అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శనివారం



పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలోని ముజోఫర్ నగరంలో నవంబర్ 12 నుంచి 15 వరకు ఎంసిపిఐ(యు) ఐదో జాతీయ మహాసభలు జరుగుతాయన్నారు. ఈ మహాసభలకు 14 రాష్ట్రాల నుండి ఎంసిపిఐ(యు) ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరళివెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో తడుక కౌసల్య, నాగెల్లి భాస్కర్, దండు సారయ్య, సుదర్శన్‌రెడ్డి, ఎలకంటి చిన్న ఎల్లయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బంతి తోటలో క్షేత్రీయ ప్రదర్శన

దుగ్గొండి, నవంబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని తొగర్రాయి గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న ఉద్యానవన పంటల్లో హన్మకొండ చైతన్య డీమ్డ్ వ్యవసాయ యూనివర్సిటి కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులు క్షేత్రీయ ప్రదర్శన శనివారం



నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి చిలువేరు దయాకర్ మాట్లాడుతూ రైతులు చేసే ఉద్యానవన పంటలు, పత్తి, మొక్కజొన్న, పసుపు, మిర్చి, బొప్పాయి, బంతి, క్యాబేజి, క్యాలీ ఫ్లవర్ తోటలపై విద్యార్థులకు అవగాహన పరిచారు. పంటల్లో వచ్చే చీడ పీడల గురించి వివరించారు. దిగుబడులు సాగు సాగు పద్ధతులపై విద్యార్థులకు తెలియపరిచారు. రైతుల మెలుకువలను పంటలు సాగు చేయు విధానం వివరించారు. ప్రొఫేసర్లు సుమ, దినకర్, కవిత, ప్రియదర్శిని, సర్పంచ్

# ఘనంగా సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు

పోచమ్మమైదాన్, నవంబర్ 5, ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ మహానగరం 27వ డివిజన్ ,టీఆర్ఎస్ నాయకులు చింతాకుల సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు గోవిందరాజస్వామి ఆలయ ప్రధానార్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, స్థానిక ప్రజల ఆధ్వర్యంలో డివిజన్‌లో కేక్ కటింగ్ చేసి ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆత్మీయుడుగా, డివిజన్ కార్యకర్తలకు అండగా నిలిచే నాయకులని వారు కొనియాడారు. అనంతరం డివిజన్‌లో శరత్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో స్థానికులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో సుమారు 200 మంది కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గందె కల్పన నవీన్, చింతాకుల అనిల్ కుమార్, సోమిశెట్టి ప్రవీణ్, ప్రముఖ వ్యాపారవేత్తలు, డివిజన్ ప్రజలు, అభిమానులు కలిసి సునీల్‌కుమార్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మద్యం ప్రియులకు చుక్కలు చూపిస్తున్న ఎల్కతుర్తి పోలీసులు

ఎల్కతుర్తి, నవంబర్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రంలో స్థానిక ఎస్సై పరమేష్ ఆధ్వర్యంలో సాయం కాలం పూట మద్యం ప్రియులకు చుక్కలు చూపిస్తూ వాహన దారులను చెక్ చేస్తూ మద్యం తాగుతున్న విషయాన్ని పసి గడుతూ మద్యం సేవించిన వారిని డ్రంక్ అండ్ డ్రైవ్ కింద వారిని స్టేషన్‌కు తరళిస్తున్నారు. పోలీసు లకు చెక్ చేస్తున్న విషయాన్ని వాహనదారులు పరారవుతు కనిపించారు. ఇలాంటివి డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం పై పోలీసుల పనితీరును మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శంకర్ సురేందర్ సదానందం శంకర్ హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, కుమారస్వామి సంపత్ తదితరులున్నారు.

# ముల్కనూర్‌లో గ్రామసభ

భీమదేవరపల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త

ముల్కనూర్ గ్రామపంచాయితీలో గ్రామసభ నిర్వహించారు. శనివారం



స్థానిక సర్పంచ్ మాడుగుల కొమురయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో గ్రామంలోని నీటి సరఫరా డ్రైనేజ్ తడి పొడి చెత్త డంపింగ్ నిర్వహణ హరితహారంలో వృక్షాల పెంపకం ప్రజల వైద్య ఆరోగ్య పై గ్రామ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రెటరీ పూర్ణచందర్ ఉప సర్పంచ్ సుద్దాల రఘు, ముల్కనూర్ ప్రభుత్వ ఆస్పత్రి హెచ్‌ఓ రాజేశ్వర్ ఏఎన్ఎంలు అంగన్వాడీ కార్యకర్తలు మహిళా సంఘ సీఏలు వీవోలు వార్డు సభ్యులు గ్రామ కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు తెలంగాణ వైతాళికులు ఆదర్శం

పరకాల, నవంబర్ 5, ప్రభాతవార్త

తెలంగాణ వైతాళికులకు గౌరవించుకోవడం మన కర్తవ్యమని, నేటి యువత దాశరథిని ఆదర్శంగా తీసుకోవాలని పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు అన్నారు. తెలంగాణ సాహితి సౌరభం దాశరథి కృష్ణమాచార్య వర్ధంతి సంద ర్భంగా ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని సగర్వంగా ప్రకటించి, తెలంగాణలో ఉద్యమ చైతన్యం కలిగించిన గొప్ప కవి, ఉద్యమకారుడు దాశరథి కృష్ణమాచార్యులు అని అన్నారు. అగ్నిధార పేరుతో ప్రజలను జాగృతం చేశారని తెలిపారు. సాహిత్య రంగంలో దాశరథి సేవలకు గుర్తుగా తెలంగాణ ప్రభుత్వం ఆయన జయంతి వేడుకలను అధికారికంగా



నిర్వహిస్తున్నదని, దాశరథి పేరుతో ప్రభుత్వం అవార్డును అందిస్తున్నదని చెప్పారు. సాహిత్యమే ఆయుధంగా స్వాతంత్ర్య పోరాటం చేసిన మహాధీరుడు దాశరథి అని కొనియాడారు. తెలంగాణ విముక్తి కోసం ఆయన అందించిన స్ఫూర్తి చేసిన రచనలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయని అన్నారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా నినదించిన దాశరథి, తెలంగాణ ప్రజల స్వేచ్ఛ కోసం చారిత్రక ఉద్యమానికి ప్రేరణగా నిలిచారన్నారు. దాశరథి తెలుగు కవి అయినప్పటికి తెలుగు, ఉర్దూలను ఆయన తన రెండు కండ్లుగా భావించి సాహిత్య జీవనం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు పావుశెట్టి వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, పర కాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపాల్ కౌన్సిలర్లు, చెరిపెల్లి సునీత శంకర్, యూత్ అధ్యక్షులు మొలుగూరి శ్రీనివాస్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు మునుకుంట్ల రాజు, ఎస్సీ సెల్ కార్యదర్శి రాజారమేష్, వార్డు అధ్యక్షులు ఏరుకొండ అవినాశ్, బొచ్చు శ్రీనివాస్, బొచ్చు వెంకటేష్, కోగిల డబ్బాల రవి, మంద విజేందర్, ఆకునూరి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# పరమశివునికి కార్తీక మాసం క్షీరాబ్ధి ద్వాదశి ప్రత్యేక పూజలు

పరకాల, నవంబర్ 5, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని శ్రీభవానీ కుంకుమేశ్వరస్వామి శివాలయంలో శనివారం క్షీరాబ్ధి ద్వదశి సందర్భంగా ఈశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈశ్వరుడికి విశేషంగా రుద్రాభిషేకం, పుష్పార్చన, బిల్వార్చన, శ్రీచక్రదేవతకు కుంకుమార్చన, నీరజనం మంత్రపుష్పం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ, సంపత్‌కుమార్ శర్మ ఘనంగా పూజలు నిర్వహించారు.

**అన్నదానం గొప్పది....**

అన్ని దానాల్లో కంటే అన్నదానం గొప్పదని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి తెలిపారు. శనివారం పట్టణంలోని భవానీ కుంకుమేశ్వరస్వామి దేవాలయంలోని మున్సిపల్ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ హరిప్రసాద్ ఆద్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ... ఎంత సంపద ఉన్న నలుగురికి పెట్టే గుణం ఉన్న వాడే అసలైన ధనవంతుడిని పేర్కొన్నారు. భక్తులకు అన్నం, సాంబారు, మజ్జిగతో కలిసి వడ్డించారు. అన్నదానం చేసిన వారిని అభి



నందించి ఇదేవిధంగా కొనసాగించేందుకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి, ధర్మకర్తలు రాజు, శ్రీధర్, రఘుపతి, సుజాత- రాజు దంపతులు, ప్రసాద్ భక్తులు పాల్గొన్నారు

# రోడ్డుపై కల్లాలు.. యమ పాశంగా మారే

**- తీవ్ర గాయాలు మృత్యువాత భారిన పడుతున్న వాహనదారులు**

**-రైతులకు కల్లాల ఏర్పాటుకు అవగాహన కల్పించండి**

ప్రభాతవార్త, భీమదేవరపల్లి

రైతులు రోడ్లపై కల్లాలు యమపాశాలుగా మారాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులు తమ వ్యవసాయ బావుల వద్ద కల్లాలు ఏర్పాటు చేసుకోవాలని ఆర్థిక సహాయం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులు తమ వ్యవసాయ బావుల వద్ద కల్లాలు ఏర్పాటు చేసుకోవాలని ఆర్థిక సహాయం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన పథకాన్ని రైతులు కొందరు మాత్రమే సద్వినియోగం చేసుకొని మిగతా రైతులు రోడ్లపై వరి కల్లాలను ఏర్పాటు చేస్తూ వాహనదారులకు ప్రమాదకారులుగా మారాయి. రోడ్లపై వరి కల్లాల వల్ల ఇరుకు రోడ్లు ఏర్పడివాహనదారుల ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులకు వెలుతురు లేక సరిగా కనిపించక తీవ్ర ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారని ప్రమాదం భారిన పడిన వాహనదారుల కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు వ్యవసాయ బావుల దగ్గరగా ఉండే రోడ్లపై రైస్ మిల్లుకు అతి సమీపంలో ఉన్న రోడ్లపై రైస్ మిల్ యజమానులు వారు కొనుగోలు చేసే రైతు ధాన్యాన్ని రోడ్లపై ఆరవేయడం వల్ల వరిధాన్యం తేమ కోల్పోయి అధిక ధర పలుకుతుందని రైతుల ఆశ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం చెరువు తీసుకొని రైతులకు రోడ్లపై కల్లాల వల్ల కలిగే ప్రమాదాలు వాహనదారుల కుటుంబాలకు జరిగే తీవ్ర నష్టం అవగాహణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.



# హైకోర్టు ప్రభుత్వ ప్లీడర్ జయకర్‌కు ఘన సన్మానం

గీసుగొండ, నవంబర్ 5, ప్రభాతవార్త

గీసుగొండ మండలం ధర్మారాఇకి చెందిన ప్రముఖ సీనియర్ హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది బైరపాక జయకర్ ద్వితీ సారిగా హైకోర్టుకు ప్రభుత్వ ప్లీడర్‌గా నియమితులు కావడంతో ఈ సందర్భంగా వరంల్ జిల్లా న్యాయ వాదుల భార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో శనివారం జయకర్‌ను అత్యంత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది ఎల్కుర్తి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ జయకర్ హైకోర్టుకు రెండు పర్యాయాలు ప్రభుత్వ ప్లీడర్‌గా నియమితులు కావడం హర్షనీయమని కొనియాడారు. ప్రభుత్వన్యాయవాదిగా అత్యంత కీలకమైన ప్రభుత్వ కేసులను చేధించడంతో ఆరితేరిన దిట్టగా రాణిస్తూ ప్రభుత్వమన్ననలు పొందుతూ జయకర్‌ను, ప్రభుత్వం మళ్లీ హైకోర్టుకు రెండవ విడతగా ప్రభుత్వ ప్లీడర్‌గా నియమించిందని ఈ నియామకము ఉమ్మడి జిల్లా బార్ అసోసియేషన్‌కే గర్వకారణమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. జయకర్ మున్ముందు మరెన్నో పదోన్నతులు పొందుతూ అదే హైకోర్టులో జడ్జిగా నియమితులు కావాలని జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాదులు కొంగర పూర్ణచందర్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గునిగంటి శ్రీనివాస్, బార్ కౌన్సిల్‌మెంబర్ దుస్స జనార్ధన్ తదితర సీనియర్ న్యావాదులు పాల్గొన్నారు.



## దళితుల భూములకు పట్టాలివ్వాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

*హసన్‌పర్తి నవంబర్ 5ప్రభాతవార్త:*

హసన్‌పర్తి మండలంలోని భీమారంలో రెవెన్యూలో గల 340సర్వే నంబర్లో భీమారం ఎస్.సి వారికి చెందిన భూములకు తెలంగాణ పట్టా పాసు పుస్తకములు ఇవ్వాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ను కలసి వినితి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వారసత్వంగా సాగు చేసుకుటున్న దళితుల భూములకు పట్టాలు ఇప్పించాలని రైతు బందు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీబాబు నాయకత్వంలో ఎమ్మెల్యేను కలిసి విన్నవించు కున్నామని తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని కేసీఆర్ తో మాట్లాడి న్యాయం చేస్తానని మాటిచ్చారని అన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకపోతానని, హామీ ఇచ్చారని తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి, భీమా సొమ్ము చెక్కులు లబ్ధిదారులకు పంపిణి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి

*మామునూర్, నవంబర్ 5ప్రభాతవార్త:*



గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ సింగారం గ్రామానికి చెందిన 5 గురుకి కళ్యాణలక్ష్మి లబ్ధిదారుల కు 5లక్షల 580రూపాయలు విలువ గల చెక్కుల ను బిఆర్ఎస్ వరంగల్‌జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అరూరి రమేష్ స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన దాసరి నరసింహా రెడ్డి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మరణించారు. వీరికి పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయలపార్టీ ఇన్సూరెన్స్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులైన దాసరి విజయకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలో ఏఒక్క టీఆర్ఎస్ కార్యకర్తకు, ఏకుటుంబానికి అన్యాయం జరుగదని ప్రతి విషయంలో కంటికి రెప్పలా కాపాడు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట దర్గా సిఎసిఎస్ చైర్మన్ ఊకంటి వనరెడ్డి, మండల రైతు బందు కోఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు దొపతి జయపాల్‌రెడ్డి, ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి

### వరంగల్ ఎ.సి.పి కలకోట గిరికుమార్

*వరంగల్ క్రైమ్ నవంబర్ 5, ప్రభాతవార్త:*



సామాజిక మాధ్యమాలు ప్రస్తుత రోజుల్లో విప రీతంగా ప్రజ్వ రిల్లుతున్న నేప ధ్యంలో కళాశాల విద్యార్థినిలు, మహిళలు సైబర్, క్రైమ్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని వరంగల్ ఎ.సి.పి కలకోట గిరికుమార్ అన్నారు. వరంగల్ డివిజన్ మిల్స్ కాలనీ పరిధిలోని ఎ.ఎస్.ఎమ్ కళాశాలలో మిల్స్ కాలనీ ఇన్స్ పెక్టర్ ముస్క శ్రీనివాస్ ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ అవగాహన కార్యకమంకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంలో ఏసీపీ మాట్లాడుతూ ప్రస్తుం టెక్నాలజీ పెరుగుతున్న ఈ రోజుల్లో సైబర్ నేరాలు చేసే దుండగులు ఎక్కువ అయ్యారని, వారి నుండి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు సామాజిక మాధమాల్లో ఎలాంటి అవసరమైన పోస్టింగులకు సమాధానం ఇవ్వరాదని తెలిపారు. వాట్స్ ఆప్, ఇన్‌స్ట్రాగ్రామ్ ల ద్వారా అమ్మాయిలను ప్రలోభాలకు గురి చేసే మోసాలకు పాల్పడుతున్నారని, అలాటి మెసేజ్ లకు దూరంగా ఉండాలని సూంచించారు. కళాశాల ఉపాద్యాయులు సైతం విద్యార్థుల స్థితిగతులను, నడవడికను ఎప్పటి కప్పుడూ కనిపెట్టుకుంటు ఉండాలని, అవసరం అయితే వారి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని పేర్కోన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉందన్న విషయాన్ని గుర్తుంచుకోని నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విల్స్ కాలని ఎస్సై అనిల్ కుమార్, కళాశాల ఉ పాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

## జాతీయ సమైక్యత కోసమే రాహుల్‌గాంధీ జోడో యాత్ర

### -యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్

*పరకాల, నవంబర్ 5, ప్రభాతవార్త*



జాతీయ సమైక్యత కొరకు రాహుల్ గాంధీ జూడో యాత్ర ప్రారం భించినట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొయ్యాడ శ్రీనివాస్ అన్నారు. శనివారం రాహుల్‌జోడో యాత్రలో సంగారెడ్డి జిల్లా జోగిపేటలో పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ విద్వేష విష, విమర్శల విధ్వంసాలతో విచ్ఛిన్నం నుండి విడుదల కోసం వేసిన అడుగే భారత్ జోడోయాత్ర అని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రాహుల్ యాత్రకు ప్రజల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుందని, దేశ సమగ్రతను కాపాడే కాబోయే భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని, యువకులు, పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారని, వారి యాత్రలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, రాష్ట్రంలోనే కాదు దేశంలో నలుమూలల కాంగ్రెస్ పవనాలు విస్తున్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న విద్వేషపూరితమైనటువంటి మతాలను వర్గాలను విభజించి కుట్రపూరితమైనటువంటి పరిపాలన చేస్తున్న సందర్భంగా ప్రజాస్వామ్య భారతదేశంలో అన్ని వర్గాలను ఒకే తాటిపైకి తెచ్చిన భారత నిర్మాణాన్ని చేయాలని ఉద్దేశంతోనే దేశ వ్యాప్తంగా 3750 కిలో మీటర్ల పాదయాత్ర చేయనున్నట్లు పేర్కొన్నారు.

## భవన నిర్ణా కార్మిక జిల్లా కమిటీ సమావేశం

### జిల్లా అధ్యక్షుడు ఎండి సాధిక్

*మామునూర్ నవంబర్ 5ప్రభాతవార్త:*



భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘ జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎండి సాధిక్ అధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎంజాల మల్లేషం, రాష్ట్ర కార్మిక నాయకులు హజరై కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికుల ఐక్యత కోసం, సంఘ బలోపేతానికి కావాల్సిన హన్మకొండ జిల్లా పూర్తి కమిటీని సాధిక్, రాష్ట్ర నాయకుల సమక్షంలో నియమించడం జరిగింది. జిల్లా ఉపాదక్ష్యులుగా దుప్పటి సాంబయ్య, గిన్నారపు రవి, రెనుమల్ల శ్యామ్, మినుగు రవి, జెరిపోతుల సారంగపాణి, కళ్యాణ్, అనిల్, బిక్షపతి, ముత్యం అశోక్, బాబు, సాయి, రాజు, స్వామి, సంపత్, అరుణ్, రవిలను, రాష్ట్ర, జిల్లా నాయకులు థశరతం, మహేందర్, సారంగపాణి, రాజు సలహామేరకు ప్రకటించారు

## రాయితో దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు

### మట్వాడా ఇన్‌స్పెక్టర్ సీహెచ్.రమేష్

*వరంగల్ క్రైమ్ నవంబర్ 5ప్రభాతవార్త:*



వరంగల్ ఆటోనగర్ లో వరుసకు బావ అయిన వ్యక్తి పై అతని సోంత బామ్మర్ధి రాయితో దాడి చేసిన ఘటనలో ఆ యువకునిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు మట్వాడా ఇన్స్ పెక్టర్ సీహెచ్ రమేష్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి వివరాలు వెల్లడిస్తూ ఆటో నగర్ జంక్షన్లో ఓ వ్యక్తిపై తన అక్కను కాపురానికి తీసుకువెళ్లడం లేదనే నెపంతో బాధితుని తోడల్లుడు, బామ్మర్ధి కలిసి దాడి చేయడం జరిగిందని ప్రథమ చికిత్స నిమిత్తం ఎంజీఎంకు పంపామని, చికిత్స పోందుతున్న యువకుడు బామ్మర్ధి రాయితోను, కర్రతోను దాడి చేసి గాయం చేసిన్నట్లుగా పిర్యాదు చేసారని అన్నారు. పిర్యాదు తీసుకుని కేసు నమోదు చేశామని దర్యాప్తు అనంతరం చర్యలు తీసుకుంటామని ఈ సందర్బంగా తెలిపారు.

## విత్తనాల కంపెనీలపై కేసులు నమోదు చేయాలి

### - సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా, జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 05, ప్రభాతవార్త:*

రైతులు ఆరుగాలం కష్టపడుతూ రెక్కలు ముక్కలు చేసుకొని పంటను సాగుచేసుకుంటుంటే కొంతమందది వ్యాపారస్తులు విత్తనాల కంపెనీలతో



కుమ్మక్కై రైతులకు నకిలీ విత్తనాలను ఇవ్వడం జరిగిందని, అలాంటి కంపెనీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా, జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మట్లాడుతూ జిల్లాలోని గూడూరు, మహబూబాబాద్, దంతాలపల్లి, వరంగల్ జిల్లాలో నెక్కొండ, చెన్నారావుపేట, రాయపర్తి, ఇతర మండలాలలో నకిలీ వరి, మిర్చి విత్తనాలు పంపిణీ చేశారన్నారు. రైతులు వందల ఎకరాలలో నకిలీ విత్తనాలు వేసి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి మోస పోయా రన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిర్రా సూరి, కె. భాస్కర్‌రెడ్డి, భీమా, పైండ్ల యాకయ్య, వెంకన్న, సుందర్, వీరు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక ర్యాలీకి మానవత దృక్పథం చూపిన ఎసిపి కి కృతజ్ఞతలు

*మామునూర్ నవంబర్ 5ప్రభాతవార్త:*

బిఎన్ఆర్‌కెఎస్ జిల్లా కార్మిక నాయకుల ఆద్వర్యంలో కార్మిక సమస్యలపై గత నెల 31న చేసిన బైక్ ర్యాలీకి మానవతా దృక్ప తంతో బైక్ ర్యాలీకి సహక రించిన హన్మకొండ ఎ.సి.పి కిరణ్ కుమార్ ను శనివారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. రంగాల కార్మిక సంఘం తరుపున దన్య వాదాలు తెలిపారు. రాష్ట్ర కార్య దర్శి పంకెర్ల కుమార స్వామి, జిల్లా అధ్యక్షులు మూల వీర నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అజిముద్దిన్, సారయ్య, తదితర కార్మిక నాయకులు

## పుట్టినరోజును పురష్కరించుకుని ఆర్దిక సహాయం

*నెల్లికుదురు,నవంబర్ 5,ప్రభాతవార్త*

మండలంలోని పార్వతమ్మగూడెం గ్రామానికి చెందిన కాంగ్రేస్‌పార్జీ జిల్లా ఉపాధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి పుట్టినరోజు వేడుకను కాంగ్రేస్‌పార్టీ కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. కాగ పుట్టిన రోజును పురష్కరించుకుని మండలంలోని నైనాల గ్రామానికి చెంది కేతరాజు వీరన్న కుటుంబానికి యాదవరెడ్డి చేతుల మీదుగా రూ. 10వేలను ఆర్దికసహాయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ గుగులోతు బాలాజీ, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు గుగులోతు బాస్కర్, గ్రామపార్టీ అధ్యక్షులు లక్కి(యాకుబ్), సురేష్, ఎల్‌ఎచ్‌పిఎస్ మండల కన్వీనర్ దేవేందర్, గంగిడి ఎల్లారెడ్డి, యాకసాయిలు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సోమన్న ఆలయానికి లక్షరూపాయల విలువైన సౌండ్‌సిస్టం బహుకరణ

*పాలకుర్తి, నవంబరు5, ప్రభాతవార్త:*

మండలకేంద్రంలని స్వయంభు శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి వరంగల్‌జిల్లా పర్వతగిరి మండలం అనంతారం గ్రామానికిచెందిన గుండా మనోహర్ జ్ఞాపకార్థం ఆయన భార్య గుండా వెనమ్మ కుమారుడు-కోడలు గుండా రమేష్-విజయలక్ష్మి(వరంగల్ అర్బన్ కోఆపరేటీవ్ బ్యాంక్ మేనేజర్) దంపతులు, వారి కుమారులు అభిషేక్, అఖిలేష్‌లు గుట్ట చుట్టూ ఉన్నటువంటి పరిసరాల్లో హరిహరాదుల నామస్మరణ కొరకు సుమారు లక్షరూపాయల విలువైన సౌండ్‌సిస్టంను శనివారం ఆలయ ఈవో రజనికుమారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్

**- 142 మంది లబ్దిదారులకు చెక్కుల పంపిణీ - మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** నిరుపేదలకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకం గొప్ప వరమని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో కరీంనగర్ అర్బన్, కొత్తపల్లి మండలాలకు చెందిన 142 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలుస్తుందన్నారు. కెసిఆర్ అన్నగా, మేనమామగా నిరుపేద ఇంటి ఆడబిడ్డలకు అండగా ఉంటానని కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇలాంటి పథకం అమలు చేయడం లేదన్నారు. గతంలో పాలించిన కాంగ్రెస్, బిజెపి పాలకులు పేదింటి ఆడబిడ్డల కష్టాలను పట్టించుకోలేదన్నారు. గత పాలకులకు ఆడబిడ్డల వివాహాలకు అండగా





నిలువాలనే ఆలోచన రాలేదని, సంక్షేమ పథకాల అమలు కేవలం సిఎం కెసిఆర్‌కే సాధ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంపద పెంచి, పెరిగిన సంపద పేదలకు ఇవ్వాలనేదే సిఎం కెసిఆర్ లక్ష్యమన్నారు. అందుకోసమే తెలంగాణ రాష్ట్రంలో గొప్ప గొప్ప పథకాలు పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక నాణ్యమైన ఉచిత విద్యుత్, నీళ్ళు, రైతు బంధు అందిస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. పేద ఆడబిడ్డలకు పెళ్ళైన నెల రోజుల్లో కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ ద్వారా చెక్కులు అందిస్తున్నామని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే గురుకులాల్లో ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 1.25 లక్షల రూపాయలు వెచ్చించి నాణ్యమైన విద్యను అందిస్తునామన్నామన్నారు. బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల సంక్షేమం టిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్‌కుమార్, నగర మేయర్ సునిల్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్‌గౌడ్, ఎంపిపిలు తిప్పర్తి లక్ష్మయ్య, పిల్లి శ్రీలత, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, జెడ్పిటిసిలు, కార్పోరేటర్లు, సర్పంచ్‌లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ పద్ధతులపై రైతులు అవగాహన కలిగిఉండాలి

**- కిసాన్ గ్రామీణ మేళా విజయవంతం**

**- కిసాన్ గ్రామీణ మేళా కన్వీనర్ సుగుణాకర్‌రావు**






**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** అన్ని రకాల నూతన వ్యవసాయ పద్దతులపై రైతులు ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవాలని కిసాన్ గ్రామీణ మేళా కన్వీనర్ సుగుణాకర్‌రావు అన్నారు. శనివారం కరీంనగర్ పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో కిసాన్ గ్రామీణ మేళా మూడవ రోజు ముగింపు సమావేశంలో సహాకార సంఘాలు, మహిళ సంఘాల పటిష్టత, వ్యవసాయ ఉత్పత్తులు, మార్కెటింగ్ సౌకర్యం అంశాలపై నిపుణులు మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై బిజెపి మధ్యప్రదేశ్ ఇంచార్జీ మురళీధర్‌రావు మాట్లాడుతూ... మొదట గ్రామీణ జీవనం ఏ విధంగా ఉండేదో వివరించారు. పంటల ఉత్పత్తిగా డెయిరీ, పౌల్ట్రీ, మత్స్య సంపద తదితర అనుబంధ రంగాలను కూడా చేసినప్పుడే రైతులను భాగుపడారని ఆయన పేర్కొన్నారు. గొర్రెలు చేపల పంపిణీలగానే అవు, గేదెలను ప్రతి ఇంటికి అందజేయవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం కిసాన్ గ్రామీణ మేళా కన్వీనర్ సుగుణాకర్‌రావు మాట్లాడుతూ... ఈ మేళా ద్వారా వ్యవసాయంలో నూతన పద్దతులు, అంశాలపై రైతులకు అవగాహన వచ్చిందన్నారు. కిసాన్ జాగరన్ మూడు రోజుల నిర్వాహణతో సంతృప్తి చెందకుండా భవిష్యత్తులో రైతు, మహిళా సంఘాలు గ్రామీణ ప్రజల అర్ధిక అభివృద్ధికై ఇలాంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ.. ఎరువులు ఎక్కవ మోతాదులో వినియోగించకూడదని భూసారాన్ని కాపాడే చర్యలు చేపట్టాలని సూచించారు. ఆదర్శ రైతులు లక్ష్మీ, రజినిరెడ్డిలు మాట్లాడుతూ... ఏ విధంగా విభిన్న పద్దతుల్లో పంటలు పండించారో వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, కన్నెబోయిన ఓదెలు, లింగంపల్లి శంకర్, దుర్గ మారుతి, హరికుమార్‌గౌడ్, ఏరెడ్డి రాజిరెడ్డి, మొలుగురు కిషోర్, ప్రదీప్ యాదవ్, నరహరి, మహ్మద్ మునీర్ ఖాన్, నరసింహారెడ్డి, ప్రశాంతిరెడ్డి, సొన్నాకుల శ్రీనివాస్, బాసరవెల్లి మల్లేశం యాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజల మన్ననలను పొందేలా పనిచేయాలి

**- ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలి - నిత్య జీవితంలో యోగా, వాకింగ్ ఒక భాగం చేసుకోవాలి**

**- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా ఆర్మడ్ రిజర్వ్, సివిల్ పోలీసు సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు. ఈ పరేడ్‌కు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే హాజరై గౌరవ వందనం స్వీకరించి తర్వాత సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్డ్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్, సిబ్బంది ప్రదర్శనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ప్రతిరోజు ఉదయాన్నే కనీసం ఒక అరగంట యోగా, ధాన్యం, నడక ఏదో ఒకటి చేయాలని, సాధ్యమైనంత వరకు బయట ఆహారం తినడం మానేయాలని తెలిపారు. రెగ్యూలర్‌గా హెల్త్ చెకప్ చేసుకోవాలని సూచించారు. వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ, యూనిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్నెస్‌కి ఉపయోగపడుతుందన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేలాగా పనిచేస్తూ పోలీసుశాఖకి, జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేలా పనిచేయాలని, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా సర్వీస్‌కు సంబంధించిన సమస్యలు ఉన్నా హెచ్‌ఆర్ఎంఎస్‌లోని గ్రీవెన్స్ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ఈ పరేడ్‌లో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ విశ్వప్రసాద్, ఆర్ఐలు రజనీకాంత్, యాదగిరి, సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, ఎస్ఐలు ఆర్ఎస్ఐలు, ఆర్మ్డ్ సిబ్బంది, సివిల్ సిబ్బంది ఉన్నారు.





# రైతులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- జిల్లాలో 110 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు**

**- కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాం - మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త** ప్రతి రైతుకు న్యాయం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం కొత్తపల్లి మండలంలోని మల్కాపూర్, కమాన్‌పూర్, ఎలగందల, ఖాజీపూర్, ఆసిఫ్‌నగర్‌లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ... రాష్ట్రం అవిర్భావానికి ముందు వ్యవసాయానికి సరైన నీరు, విద్యుత్ సౌకర్యాలను కల్పించకపోవడంతో వ్యవసాయం దండగ అనే పరిస్థితులు ఏర్పాడ్డాయన్నారు. రాష్ట్ర అవిర్భావ అనంతరం 24 గంటల ఉచిత విద్యుత్ కాళేశ్వరం ప్రాజెక్టుతో సమృద్ధిగా నీరు, రైతు బంధు పథకాలను ప్రవేశపెట్టడంతో బీడు భూములు పచ్చని పంటపొలాలుగా మారాయన్నారు. గతంలో బంతికొట్టి తూర్పార పట్టె పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 4 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనాతో 350 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసి, ప్రస్తుతం జిల్లాలో ధాన్యాన్ని బట్టి ఇప్పటి వరకు 110 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 1800 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకొని 77 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. శుక్రవారం వరకు 6100 మంది రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయగా శనివారం మరో 4 వేల మంది రైతులు నుండి పంటను కొనుగోలు చేయడం జరిగిందని తెలియజేశారు. అవసరాన్ని బట్టి మరిన్ని కేంద్రాలను ప్రారంభించాలని అధికారులకు అదేశాలు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. కళ్ళా వద్ద రైతులకు ఇబ్బందులు కల్గించవద్దని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవతోనే రాష్ట్రంలో బొగ్గు, కరెంటు, నీళ్ళు సమృద్ధిగా లభిస్తున్నాయని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ఒక రోజు 2 లక్షల 50 వేల ధాన్యం వచ్చిన కొనడానికి సిద్ధంగా ఉన్నామని, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసుకోవడంతో పాటు గన్ని సంచులు కూడా సిద్ధంగా ఉన్నాయని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ప్రమాణాల ప్రకారం రైతులు ధాన్యం తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి తరలించిన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే దించుకోవాలని, తరుగు పేరుతో ఎవరైన రైతులకు ఇబ్బందులు కల్గిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులకు అందించేలా చూడడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జివి శ్యాంప్రసాద్‌లాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, డిసివో శ్రీమాల, కొత్తపల్లి తహశీల్దార్ చిల్లా శ్రీనివాస్, కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు, కొత్తపల్లి ఎంపిపి పిల్లి శ్రీలత, ఎంపిడివో, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి

**కొడిమ్యాల, ప్రభాతవార్త :** సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చింతలపల్లి, కోనాపూర్, సూరంపేట, గంగారంతాండా, హిమ్మత్రావ్‌పేట్, రామ్‌సాగర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి వినోద్, మండల పరిషత్ అధ్యక్షురాలు మెన్నని స్వర్ణలత,రాజా నర్సింగారావు, జడ్పిటిసి సభ్యురాలు పునుగోటి ప్రశాంతి కృష్ణారావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలెనే ధాన్యం అమ్మి రైతులు లబ్ది పొందాలిన అన్నారు.క్వింటాల్ ధాన్యం ఏ గ్రేడ్‌రకానికి 2060,కనీస సాధారణ రకానికి 2040 రూపాయలు కనీస మద్దతు ధరను అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పర్లపెల్లి ప్రసాద్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేంధర్,కొడిమ్యాల మండల రైతుబంధు అధ్యక్షులు అంకం రాజేశం,సర్పంచులు మహిపాల్, స్వామిరెడ్డి, ఎంపిటిసిలు సామల లక్ష్మణ్, వూటుకూరి మల్లారెడ్డి,సుజాత వినోద్, జగన్మోహన్‌రెడ్డి, సెర్ప్ ఏపిఎం దేవరాజ్, సిసిలు శ్రీనివాస్, రాజు ఉప సర్పంచులు సంతోష్, నర్సయ్య, వివోఏలు వాసవి, స్వప్న, రాజేశ్వరి, రాజమణి, రమ, కొనుగోలు కమిటీ నిర్వహకులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

